నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

గురువారం - 21 - మే - 2026

# తెలంగాణలో భగభగ: 47 డిగ్రీలకు చేరనున్న ఎండలు, పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

తెలంగాణ: తెలంగాణ అగ్నిగుండంలా మారుతోంది. రాష్ట్రంలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరింది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరిగి 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం వడదెబ్బ కారణంగా రాష్ట్రంలో నలుగురు మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు

మంగళవారం రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 19 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఎండ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్‌లో అత్యధికంగా 45.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండ, నిర్మల్, సిద్దిపేట, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో అనేకచోట్ల 45 డిగ్రీల మార్కును దాటింది. హన్మకొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లో 44-45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. హైదరాబాద్ నగరంలోనూ ఎండ తీవ్రత 43 డిగ్రీలకు చేరింది.

రెడ్ అలర్ట్, వడగాల్పుల హెచ్చరిక

రానున్న రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45-47 డిగ్రీల మధ్య నమోదవుతాయని, ప్రజలు మధ్యాహ్నం వేళ ఇళ్లకే పరిమితం కావాలని సూచించింది. మరోవైపు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో మంగళవారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో అక్కడ కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు.

ఎండవేడికి ప్రమాదాలు.. అకాల వర్షాలు

ఎండల తీవ్రతకు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఓ కారు ఇంజిన్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. మరోవైపు, కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు, గాలివాన బీభత్సం సృష్టించాయి. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలో గాలివానకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌లో గాలి దుమారానికి ఇళ్లపై రేకులు ఎగిరిపడ్డాయి. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ అకాల వర్షం కురిసింది.

వడదెబ్బతో నలుగురి మృతి

రాష్ట్రంలో మంగళవారం వడదెబ్బకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రైతు రాచర్ల రాజు (50), వికారాబాద్ జిల్లాకు చెందిన కార్మికుడు సామెల్ (35), ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కనక లచ్చు (52), శాంతినగర్‌కు చెందిన బిరుదుల కిరణ్‌కుమార్ (45) వడదెబ్బ తగిలి మృతి చెందారు.

# 23న మంత్రివర్గ భేటీ

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈనెల 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది. తొలుత ఈనెల 21న నిర్వహించనున్నట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసినా.. అదేరోజు సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నందున 23వ తేదీకి మంత్రిమండలి సమావేశాన్ని మార్చుతూ సర్కారు నిర్ణయం తీసుకుంది. 23న యాదగిరిగుట్టలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో.. అదేరోజు అక్కడే క్యాబినెట్ భేటీ ఉంటుందనే ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వవర్గాలు మాత్రం హైదరాబాద్‌లోనే మంత్రివర్గ సమావేశం ఉంటుందని స్పష్టం చేశాయి. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండోదశ ఇందిరమ్మ ఇళ్ల పథకం జూన్ 2 నుంచి ప్రారంభం కానుండటంతో.. లబ్ధిదారుల ఎంపికలో విధివిధానాలు, మార్పులపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. హ్యామ్ రోడ్లు టెండర్ల ప్రక్రియ ముగియడంతో.. పనుల వేగవంతంపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. భూముల విలువల్లో సవరణ, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగులు, పింఛనుదారుల ఆరోగ్య కార్డులు, ఉద్యోగ నియామకాలు, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ, జర్నలిస్టుల ఇళ్లస్థలాల అంశాలను చర్చించే అవకాశాలున్నాయి. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రారంభంపై ఈ సందర్భంగా చర్చించనున్నట్లు తెలిసింది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్

హైదరాబాద్: ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్-హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్..

ఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్ 12, 13 తేదీల్లో భారత్ లో పర్యటించనున్నారు. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ రానున్నట్లు ఆ దేశ అధ్యక్ష భవనం 'క్రెమ్లిన్' మంగళవారం అధికారికంగా ధృవీకరించింది. భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక, రక్షణ రంగ బంధం బలపడుతున్న తరుణంలో పుతిన్ పర్యటన ఖరారు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ ఢిల్లీకి వచ్చారు. ఆ సమయంలో మోదీతో కలిసి ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపై చర్చలు జరిపారు. ఆ పర్యటన జరిగిన ఏడాదిలోపే పుతిన్ రెండోసారి భారత్‌కు వస్తుండటం గమనార్హం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2022లో ప్రారంభమైన తర్వాత పుతిన్ గతేడాది డిసెంబర్‌లోనే మొదటిసారి భారత్‌లో అడుగుపెట్టారు. దానికి ముందు ఆయన 2021లో ఢిల్లీని సందర్శించారు. భారత్-రష్యా మధ్య ఏటా ఒకసారి ఇరు దేశాల అధినేతలు భేటీ అయ్యే సంప్రదాయం ఉంది. ఒక ఏడాది భారత్‌లో జరిగితే, మరో ఏడాది రష్యాలో ఈ వార్షిక సదస్సు జరుగుతుంది. భారత్ నేతృత్వంలో ఢిల్లీలో జరగబోయే ఈ ప్రతిష్ఠాత్మక బ్రిక్స్ సదస్సులో.. ప్రపంచ భద్రతా సవాళ్లు, ఆర్థిక సహకారం బలోపేతం చేయడం వంటి కీలక అంశాలపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు.

# నైజీరియాలో ఐసిస్‌పై వైమానిక దాడులు.. 175 మంది ఉగ్రవాదుల హతం

ఢిల్లీ: పశ్చిమాఫ్రికా దేశం నైజీరియాలో ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశ ఈశాన్య ప్రాంతంలో అమెరికా, నైజీరియా బలగాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల్లో 175 మందికి పైగా ఐసిస్ ఫైటర్లు హతమయ్యారు. ఈ విషయాన్ని నైజీరియా సైన్యం అధికారికంగా ధ్రువీకరించింది. నైజీరియా ఆర్మీ అధికార ప్రతినిధి సమైలా ఉబా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "యుద్ధ క్షేత్రంలో 175 మందికి పైగా ఐసిస్ మిలిటెంట్లు హతమయ్యారు" అని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఉగ్రవాదుల చెక్‌పోస్టులు, ఆయుధ డిపోలు, లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు వారికి నిధులు సమకూర్చే నెట్‌వర్క్‌ల ప్రధాన కార్యాలయాలను కూడా ధ్వంసం చేసినట్లు వివరించారు. కొన్ని నెలలుగా నైజీరియా, అమెరికా మధ్య సైనిక సహకారం గణనీయంగా పెరిగింది. గత వారం కూడా ఇరు దేశాల బలగాలు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో ఐసిస్ గ్లోబల్ సెకండ్-ఇన్-కమాండ్ అబు-బిలాల్ అల్-మినుకి హతమయ్యాడు. తీవ్రవాదంపై పోరాటంలో ఇది ఒక కీలక సహకారానికి నిదర్శనమని నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబు పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌పై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, తన ఆదేశాల మేరకు అమెరికా, నైజీరియా బలగాలు ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయని తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో తెలిపారు. లక్ష్యాలను గుర్తించడంలో, నిఘా సమాచారాన్ని సేకరించడంలో నైజీరియా బలగాలు కీలక పాత్ర పోషించాయని ఆఫ్రికామ్ కమాండర్ డాగ్విన్ ఆండర్సన్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం, 2009 నుంచి బోకో హరామ్, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థల కారణంగా నైజీరియాలో 40,000 మందికి పైగా మరణించగా, 20 లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు.

# అందరి డేటా నా దగ్గర ఉంది

అమరావతి: అధికారం ఉందని పదిమందిని వెంటేసుకుని తిరగడం కాదు. అలా చేస్తే పార్టీ నిర్వీర్యమవుతుంది. పార్టీ కోసం పనిచేసేవారిని వదిలి.. మీ ఇళ్లలో ఉండేవారికి పదవులు ఇవ్వడం, ఆపై మీరే పెత్తనం చేయడం తగదు. కొన్ని క్లస్టర్లు, పంచాయతీల్లో పరిశీలిస్తే.. పార్టీ పరిస్థితి సీ గ్రేడ్‌కు పరిమితమైంది. అందరినీ కలుపుకొని పోవాలి. పార్టీలోనే ఉంటూ కొందరు అలకబూని ఇంట్లో ఉంటున్నారు. ఇది చాలా ప్రమాదకరం. ఎమ్మెల్యేగా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాలి. దురుసుతనం తగ్గించుకుని.. అందరితో కలిసి వెళ్లాలి' అని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డికి సీఎం చంద్రబాబు సూచించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం తుమ్మలపెంటలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరిలో కావలి ఎమ్మెల్యే 107వ స్థానంలో ఉన్నారు. అందరి డేటా నా దగ్గర ఉంది. కార్యకర్తలు కూడా రోడ్లపైకి రావాలి. ప్రతిపక్షంలో ఉంటేగానీ జ్ఞానోదయం కాదా? మహిళలకు సగభాగం రిజర్వేషన్లు అని చెబుతున్నా.. కార్యక్రమంలో మహిళలు తక్కువగా ఉండడమేంటి? ఈ ఏడాదిలోనే సహకార, స్థానికసంస్థల ఎన్నికలు జరుగుతాయి. వాటిలో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలి. 2019-24 మధ్యలో జరిగిన పాలనను ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

మొదటి పేజి తరువాయి

"గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి కుట్రల వరకు వారిది విధ్వంసమే. ఆ విధ్వంసాన్ని సరిదిద్దడానికి మాకు 23 నెలలు పట్టింది. ఇప్పుడు రాష్ట్రం బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది" అని అన్నారు. రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 24 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తున్నామని, రాయలసీమలో డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు, తిరుపతి వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్ వస్తున్నాయని వివరించారు.

బీసీల సంక్షేమమే టీడీపీ డీఎన్ఏ

టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారని, వారికి దశాబ్దాల అనుబంధం ఉందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి రుణం తీర్చుకుంటామని చెప్పారు. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు, వడ్డెర్లకు, గీత కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి జీవన ప్రమాణాలు పెంచడమే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

"చేపలు పట్టడమే కాదు, వాటిని అమ్ముకోవడంలోనూ మత్స్యకారులకు అండగా ఉంటాను. మీ ఉత్పత్తులకు మంచి ధర వచ్చేలా, ప్రపంచవ్యాప్తంగా గిరాకీ సృష్టించేలా ఒక మార్కెటింగ్ మేనేజర్‌లా నేను వ్యవహరిస్తాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేపలు మంచి పౌష్టికాహారమని, ప్రోటీన్లు అధికంగా ఉండే ఈ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఈ అవకాశాన్ని మన మత్స్యకారులకు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కేవలం వేటకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతతో, కొత్త ఆదాయ మార్గాలతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం, తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా, చేపల వేట నిషేధ కాలానికి గాను 1,30,796 మత్స్యకార కుటుంబాలకు, ఒక్కొక్కరికి రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేశారు. సీఎం ప్రసంగిస్తుండగానే లబ్ధిదారుల ఫోన్లకు డబ్బులు జమ అయినట్లు సందేశాలు రావడంతో వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మత్స్యకారుల హక్కులు, వనరులపై పూర్తి అధికారం

"ఈ తీరం మనది, ఈ బోటు మనదే, ఇక్కడి సంపద కూడా మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదు," అని ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా చెప్పారు. మన సముద్ర జలాల్లోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదని, తీరప్రాంతంలో గస్తీ పెంచి మత్స్యకారుల హక్కులను కాపాడతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులు నిండుగా ఉన్నాయని, ఆ నీటి వనరుల్లో చేపల పెంపకం చేసుకునే హక్కును మత్స్యకారులకే కట్టబెట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిష్ సీడ్ అందించాలని మత్స్యశాఖను ఆదేశించినట్లు వెల్లడించారు. మత్స్యకారుల వేటను సులభతరం చేసేందుకు, 60 శాతం సబ్సిడీతో 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు సీవీడ్ సాగు

మత్స్యకార పురుషులతో పాటు, మహిళల ఆర్థిక సాధికారతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మత్స్యకార, డ్వాక్రా సంఘాల మహిళలకు అదనపు ఆదాయం కల్పించే లక్ష్యంతో 'సీవీడ్' (సముద్రపు నాచు) సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఎస్ఎంసీఆర్ఐ సహకారంతో మహిళలకు సీవీడ్ సాగులో శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దీని ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని ఆయన హామీ ఇచ్చారు. సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సీవీడ్, తీరప్రాంత నిఘా కేంద్రం స్టాళ్లను ఆయన సందర్శించి, అధికారుల పనితీరును అభినందించారు.

అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన

తీరప్రాంత అభివృద్ధిలో మత్స్యకారులను భాగస్వాములను చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రూ. 288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నామని, దీని ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీతకు రూ. 6.19 కోట్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటుతో స్థానికులకే ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తుమ్మలపెంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# ప్రాజెక్టుల భూసేకరణనూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి

భూసేకరణలో జాప్యం జరగకుండా తక్షణమే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామన్నారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ఆయన సమావేశమై సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టుల పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై సంబంధిత జిల్లాధికారులతో జిల్లా మంత్రులు సమీక్షించి పనుల్లో పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు.

1226 గ్రామాలకు తాగునీరు : మంత్రి ఉత్తమ్

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు తొలిదశ కింద నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 1226 గ్రామాలకు తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మక పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అనుబంధ సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని కరువు పీడిత జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు తాగునీరు, పారిశ్రామిక నీటి సరఫరా అందిస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మంగళవారం జిల్లా ప్రాజెక్టులపై సచివాలయంలోఉత్తమ్ సమీక్షించారు. ప్రాధాన్యతలను పున:సమీక్షించడానికి, పనులను వేగవంతం చేయడానికి పక్షం రోజుల్లోగా మరోసారి జిల్లా ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని జిల్లా ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు.

జూరాల పూడిక తొలగింపు

గత బీఆర్ఎస్ పాలనలో పాలమూరు ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారు. పూడికతో జూరాల ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 8 టీఎంసీల కంటే తగ్గిపోయిందన్నారు. జలాశయాల పునరుద్ధరణకు కేంద్రం అమలు చేస్తున్న 'డ్రిప్'పథకం కింద జూరాల ప్రాజెక్టును చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. డ్రిప్ కింద పూడికతీతతోపాటు ప్రాజెక్టు భద్రత, నిల్వ సామర్థ్యం, నిర్వహణ మెరుగు అవుతుందని తెలిపారు.

# 21వ తేదీన పూర్తిస్థాయి కేంద్ర మంత్రివర్గ సమావేశం

2029 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీతోపాటు ప్రభుత్వంలోనూ కొత్త సమీకరణాలకు బీజేపీ అధిష్టానం తెరలేపే అవకాశముందని సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈనెల 21వ తేదీన పూర్తిస్థాయి కేంద్ర మంత్రివర్గ సమావేశం జరగనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వ పథకాల అమలు, వివిధ మంత్రిత్వ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై రేపటి కేబినెట్ సమావేశంలో సమీక్ష జరగనుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, అస్సాంలో మెరుగైన ఫలితాలు సాధించడం, పుదుచ్చేరిలో ఎన్డీయే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం వంటి పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త మంత్రివర్గం, పార్టీ జాతీయ బృందం రూపుదిద్దుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. యువత, మహిళల్లో కొత్త వారికి అవకాశం కలి?పస్తూ, కొంతమంది సీనియర్ నేతలను పార్టీ సంస్థాగత బాధ్యతలకు అప్పగించేలా కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని రెండోసారి అధికారం చేపట్టాక 2.0 ప్రభుత్వంలో 2021 జూలైలో కేబినెట్‌లో భారీ మార్పులు చేపట్టారు. మొత్తం 12 మంది మంత్రులను తప్పించారు. కొత్తగా 36 మందిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

# దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

# రాష్ట్రంలో ఏఐతో చేపడుతున్న ప్రాజెక్టులపై డాక్యుమెంటేషన్..

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో రాష్ట్రానికి మంజూరు చేయనున్న రుణంలో కృత్రిమ మేధ సాంకేతికతను ఏ మేరకు వినియోగిస్తున్నారన్న అంశానికి ప్రపంచ బ్యాంకు ప్రాధాన్యం ఇవ్వనుంది. తాజాగా జకార్తాలో 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ రెస్పాన్సిబుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ పీపుల్ సెంటర్డ్ హెల్త్' అనే అంశంపై అంతర్జాతీయ సమావేశం జరగ్గా.. 17 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనరేట్ అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఏఐ సాంకేతికతతో ఏయే ప్రాజెక్టులను ప్రభుత్వం చేపడుతోంది, భవిష్యత్తులో ఈ పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆరోగ్య రంగంలో సేవలను ఎలా మెరుగుపరచనున్నారో ఈ సమావేశంలో పాల్గొన్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు రాష్ట్ర అధికారులు వివరాలు అందజేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు ప్రపంచ బ్యాంకు రూ.4,500 కోట్ల వరకు రుణం అందించేందుకు ఆమోదం తెలిపింది. ట్రామా, క్యాన్సర్ కేర్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం లాంటి అంశాలతో డీపీఆర్ సిద్ధం చేసి ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు సమర్పించారు. అయితే, రుణం మంజూరు కావడానికి వరల్డ్ బ్యాంకు అనేక అంశాలను పరిగణిస్తుంది. వైద్య ఆరోగ్య శాఖ 'ఏఐ'ని ఎంత సమర్థంగా వినియోగిస్తోందన్న అంశానికి ప్రాధాన్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు మనం చేపడుతున్న ఏఐ ఆధారిత ప్రాజెక్టుల గురించి వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లంగ్ క్యాన్సర్‌ను కృత్రిమ మేధ ద్వారా గుర్తించి సర్కారు ఆసుపత్రుల్లో నాణ్యమైన చికిత్స అందించే కార్యక్రమం చేపట్టనున్నారు. రాష్ట్రంలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ జబ్బుల తీవ్రత అధికంగా ఉంది. దీని కట్టడికి కృత్రిమ మేధ వినియోగించి ఆరోగ్య సేవలను పెంచాలని సర్కారు నిర్ణయించింది. గర్భిణుల్లో వచ్చే సమస్యలు, మరణాలు తగ్గించేందుకు ఏఐ ఆధారంగా ప్రభుత్వం ఓ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఆయా ప్రాజెక్టుల వివరాలను అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు అందజేశారు. కృత్రిమ మేధ ద్వారా చేపడుతున్న ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు ప్రాధాన్యం ఇస్తోందని జకార్తా సమావేశానికి హాజరైన కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనరేట్‌లోని ఎన్‌హెచ్ఎం విభాగం చీఫ్ ఐటీ అధికారి మంజునాథ్ నాయక్ తెలిపారు. రుణంలో మొదటి విడత నిధులు అందడానికి మరో కీలక సమావేశం జరగాల్సి ఉందని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

# ఒప్పందం కుదరకుంటే విరుచుకుపడతాం



వాషింగ్టన్: పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. "ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుంది" అని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు.

మమ్మల్ని ఓడించడం సాధ్యం కాదు
-ఇరాన్

అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది.


ట్రంప్, నెతన్యాహులను హతమారిస్తే రూ.560 కోట్లు!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

యుద్ధంతో జీవ వైవిధ్యానికి దెబ్బ

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిఫైనరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి.

# కేంద్రంలో బీజేపీ రాజ్యం కూలబోతోంది: మమత హెచ్చరిక



కోల్‌కత్తా: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీని త్వరలోనే కేంద్రంలో అధికారం నుంచి తొలగిస్తామని మమత చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో బెంగాల్‌లో సువేందు ప్రభుత్వం మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకుందని.. వారి ఇళ్లను, దుకాణాలను అన్యాయంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. మాజీ సీఎం మమతా బెనర్జీ తన నివాసంలో టీఎంసీ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ..'పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం మైనారిటీ వర్గాలను, రోడ్డు పక్కన దుకాణాలు నడిపేవారిని లక్ష్యంగా చేసుకుంటోంది. మైనారిటీ వర్గాలను టార్గెట్ చేస్తున్నారు. దుకాణాలను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. ఈ ప్రభుత్వం మన రాజ్యాంగ భావనలు, విలువలతో చెలగాటం ఆడుతోంది. దేశాన్ని పాలిస్తున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమికి నాయకత్వం వహిస్తున్న బీజేపీ, సమీప భవిష్యత్తులో కేంద్రంలో అధికారాన్ని కోల్పోతుంది. రాబోయే రోజుల్లో ఢిల్లీలో బీజేపీని అధికారం నుంచి తొలగిస్తారు' అంటూ ఘాటు విమర్శలు చేశారు. అలాగే.. తాను, తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఎలాంటి బెదిరింపులకు లొంగబోనని స్పష్టం చేశారు. ఇక, మమతా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా హాజరయ్యారు. దక్షిణ కోల్‌కతాలోని తన ఇంటిలోని అనధికార కట్టడాలను కూల్చివేయాలని కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసీ) పంపిన నోటీసుపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ..'వారు ఏం చేయాలనుకున్నా చేయనివ్వండి... నా ఇంటిని కూల్చివేయండి, నాకు నోటీసు పంపండి. నేను ఈ విషయాలకు తలవంచను. మన రాష్ట్రానికి చాలా మంది ముఖ్యమంత్రులు ఉన్నారు, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి లాంటి వారు ఎవరూ లేరు. కెమెరా ముందు డబ్బులు తీసుకుంటూ(2014లో వివాదాస్పద నారద స్టింగ్ ఆపరేషన్) కనిపించిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేశారు. ఏది ఏమైనప్పటికీ, బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది అంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే, కూల్చివేత నోటీసు పంపిన కేఎంసీ ఇప్పటికీ టీఎంసీ నియంత్రణలోనే ఉందని, మమతకు సన్నిహితుడిగా భావించే ఆ పార్టీ ఎమ్మెల్యే ఫిర్హాద్ హకీం కోల్‌కతా మేయర్‌గా ఉన్నారని ఇక్కడ ప్రస్తావించడం గమనార్హం.

# హర్యాతండా లో తొలిజ భవాని వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం హర్యాతండా గ్రామంలో బుధవారం ఘనంగా తొలిజ భవాని పండుగ వేడుకలను ఉప సర్పంచ్ బానోత్ శ్రీను ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రఘునాధపాలెం మండలం హర్యాతండా గ్రామంలో తొలిజ భవాని పండుగను ఉప సర్పంచ్ బానోత్ శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా, అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐక్యతతో వర్ధిల్లాలని ఉప సర్పంచ్ బానోత్ శ్రీను మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుతూ ఇలాంటి పండుగలను ఐక్యతకు ప్రతీకగా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ను దెబ్బతీసేందుకు కుమ్మక్కయ్యాయి

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర ఘాటు వ్యాఖ్యలు**



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ను ఏకాకిని చేసే ఏకైక ఎజెండాతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా ప్రజాబలం దండిగా ఉన్న బీఆర్ఎస్ ను ఆ రెండు పార్టీలు ఏమి చేయలేవన్నారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి, తక్కళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన బుధవారం సమన్వయకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ లోకసభ సభ్యులు నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో రాష్ట్రంతో పాటు ఖమ్మం జిల్లా అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని, ఇక్కడ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల దృష్టి కేవలం సంపాదనపైనే తప్ప ప్రజలకు మంచి చేయాలని ఏమాత్రం కూడా లేదన్నారు. బీఆర్ఎస్ పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి చెప్పుకునేందుకు చాలా అంశాలు ఉన్నాయని, కాంగ్రెస్ సర్కారులో అంతా శూన్యమేనని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. చట్టసభల్లోమహిళలు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కేసీఆర్ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని వివరించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని, ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీనిచ్చి అమలు చేయకుండా ఘోరంగా మోసం చేసిందని ఎంపీ వద్దిరాజు నిశితంగా దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించడం లేదని, యువతకు ఉద్యోగాలు లేవని, రైతులు పండించిన పంట కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరుగుతాయని, యువతకు, మహిళలకు మంచి



అవకాశాలు లభిస్తాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు. తమిళనాడులో యువత సంపూర్ణ మద్దతునివ్వడంతో విజయ్ ముఖ్యమంత్రి అయ్యారన్నారు. బీఆర్ఎస్ కూడా యువతను, మహిళలను మరింత ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఇంకా రెండున్నరేళ్ల కాంగ్రెస్ దరిద్రాన్ని అనుభవించక తప్పదని, "రేవంత్ పోవాలి-కేసీఆర్ రావాలి" అని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఎన్నికల్లో కేసీఆర్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మనమందరం మరింత క్రమశిక్షణతో, ఐకమత్యంతో ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు మంత్రుల గూబ గుయ్యి మనేలా 10కి 10 సీట్లను బీఆర్ఎస్ గెల్చుకునేలా కష్టపడుదామని ఎంపీ వద్దిరాజు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దిండిగల రాజేందర్, కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ, ఖమర్, పగడాల నాగరాజు, మంజుల, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులకు అన్యాయం చేస్తే సహించం

**: పొదిల రవికుమార్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరు కాపులకు అన్యాయం చేస్తే సహించం అని సంఘం సీనియర్ నాయకులు పొదిల రవికుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం కు శుభాకాంక్షలు , అభినందనలు తెలియజేస్తూ వారిని వారి నివాసం లో ఘనంగా సన్మానించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల రవి కుమార్ ఈ వాఖ్యలు చేసారు. బుధవారం మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొదిల రవి కుమార్ వారి నివాసం లో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన శీలంశెట్టి వీరభద్రం , గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్ , కోశాధికారి మదూరి పూర్ణ , మున్నూరు కాపు యూత్ అధ్యక్షులు తోట రమేష్ , యూత్ కార్యదర్శి మాటేటి కిరణ్ , వీరి తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ తదితరులను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమం లో నూతన కార్యవర్గం అందరూ మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పోతూ సంఘటితం అయి భవిష్యత్ లో మున్నూరు కాపు కులాన్ని బలోపేతం చేస్తామని తెలియజేశారు . అదేవిధంగా మున్నూరు కాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహకారం తో కులాన్ని బలోపేతం చేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమం ను ఉద్దేశించి రాష్ట్ర నాయకులు పొదిల రవి కుమార్ మాట్లాడుతూ ముందుగా నూతన కార్యవర్గం ను అభినందిస్తూ వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు . మున్నూరు కాపు కులాన్ని బలోపేతం చేసి పార్టీలకు అతీతంగా పని చేస్తూ అందరిని కులుపుకుంటూ మున్నూరు కాపు సంఘాన్ని ముందుకు నడిపిస్తూ దీనికి అందరూ సహకరించాలని , అదేవిధంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం పి వద్దిరాజు రవిచంద్ర సహకారం తో సంఘాన్ని ముందుకు నడిపించాలని కోరుతూ వద్దిరాజు రవిచంద్ర కు అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు నాయకులు, మాజీ కార్పొరేటర్స్ చామకూరి వెంకట నారాయణ, గోళ్ళ వెంకట్, ఆకుతోట రాజశేఖర్ , పద్మం వెంకటేశ్వర్లు , ముత్యం కొండల్ రావు , వాసంశెట్టి రామారావు , గడిల మధు , బండారు శ్రీనివాస్ రావు , చిట్టెంశెట్టి పరమేశ్వరరావు , బొమ్మిశెట్టి రమేష్ , తిరుమలశెట్టి జయప్రకాష్ , జివివిఎల్ నరసింహరావు , కాసిన్ని శ్రీనివాస్ రావు , చౌడం నరసింహరావు , వాకాటి రమేష్ , సంపటం నరసింహ రావు ,



నాగిశెట్టి రాధాకృష్ణ , నానబాల హరీష్ , తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మున్నూరుకాపు నాయకులు , మాజీ కార్పొరేటర్ గోళ్ళ వెంకట్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి వెంకట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సన్మానించారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కంటి పరీక్షా శిబిరం




సత్తుపల్లి , ఖమ్మం , నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి లోని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శరత్ ఐమాక్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో వైద్య సిబ్బంది విక్రం సింగ్, అనిల్, లెనిన్ ఈ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి నేత్ర శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, ఏయస్.ప్రకాశరావు, బూరుగు దాసు, సాంబశివరెడ్డి, సందరరావు, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రాత్మక వారసత్వాన్ని" కాపాడుకుందాం.!!

**"హెరిటేజ్ వాక్ 'లో - జిల్లా కలెక్టర్- కూడా చైర్మన్-పరకాల ఎమ్మెల్యే:**




హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి అర్షం) (ఆత్మకూరు)నేటి శుభోదయ;మే 20; కాకతీయుల కాలం చారిత్రాత్మక శిల్ప సంపదను నాటి వారసత్వాన్ని మనమంతా కాపాడుకోవాలని వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని చారిత్రాత్మక కటాక్షపూర్ త్రికూట దేవాలయాల వద్ద బుధవారం "హెరిటేజ్ వాక్ "కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్పాయ్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ,వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి శిల్ప సంపదని కాపాడాలని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. అలాగే



స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ఈ హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పర్యాటకంగా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, స్థానిక పోలీస్ అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

**- రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో**

**ప్రజా వ్యతిరేకతతో తిరిగి సొంతగూటికి చేరుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ ఫిర్ ఆయేగే, ఇందిరమ్మ రాజ్యం బారాబర్ జాయేగా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది ఇప్పుడు ఖమ్మం నగరంలో ఏ మూలన చూసిన ఇదే హాట్ టాపిక్ గా మారుతోంది. పువ్వాడ విల్ కమ్, కాంగ్రెస్ ఖతం అని చెప్పక తప్పదు అంటున్నారు జనం. ప్రజలు కేసీఆర్ బాపు సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారు . హోరెత్తిన నినాదాలతో దద్దరిల్లిన 44 డివిజన్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బ్రహ్మ రథం పట్టారనే గుస గుస లాడుతున్నారు. పువ్వాడ అజయ్ కుమార్ కి ఈ బ్రహ్మరథం పట్టిన 44 డివిజన్ ప్రజలతో పాటు అనేక డివిజన్ లో అభివృద్ధి ప్రదాత ను ఓడించి పెద్ద తప్పు చేశామని మరోసారి ఇలాంటి తప్పు చేయబోమని చెప్పడం కొసమెరుపు. మంగళవారం ఖమ్మం 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి చేరిన కార్యకర్తలు పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అక్కడి జనం స్వాగతం పలికిన తీరు చూస్తే ఇప్పుడు ఎన్నికలు జరుగుతే పువ్వాడ అజయ్ కుమార్ బఫర్ మెజారిటీతో విజయం సాధించాడం ఖాయం అని చెప్పక తప్పదు. ఇదే స్ఫూర్తితో నేడు అదే బాటలో కాంగ్రెస్ నుంచి వలస వస్తున్న కార్యకర్తల తీరు పట్ల ఆ పార్టీ లో మంచి జోష్ నింపింది. పార్టీలో చేరికలతో బిఆర్ ఎస్ శ్రేణుల్లో పెరిగిన నయా జోష్ ఊపుతో రానున్న ఎన్నికల్లో విజయం తమదే అనే ధీమాతో బిఆర్ ఎస్ క్యాడర్ లో మంచి ఉత్సాహం నింపింది. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన మా యువ నేత, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తోనే మా ప్రయాణం అంటూ పెద్ద పెట్టున నినాదాలతో హోరెత్తించారు. భవిష్యత్తులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇక్కడే తనకు ఉన్న సమయాన్ని పార్టీ, కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల తీరు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆ పార్టీ నేతలపై చేసిన వ్యాఖ్యలతో ఆ పార్టీ లో అనేక చోట్ల అలజడి మొదలైంది. ఇటీవల చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ రెండు ముక్కలైన సంఘటన ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. అదే తీరు అనేక చోట్ల ఆ పార్టీ అనేక గ్రూపులుగా చీలి పోయే ప్రమాదం లేకపోలేదు. ప్రధానంగా ఖమ్మం అసెంబ్లీ నియోజక పరిధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అతని కుమారుడు తుమ్మల యుగంధర్ ల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఆ పార్టీ క్యాడర్ లో గందరగోళం నెలకొంది. తండ్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజాప్రతినిధులకు గౌరవం ఇస్తే, కొడుకు తుమ్మల యుగంధర్ రెండో రకం క్యాడర్ ను వెంట పెట్టుకొని కార్యక్రమాలు చేసేస్తున్నారనే అపవాదు మూటకట్టుకున్న వైనం ఆ పార్టీకి పెద్ద నష్టం చేయడం ఖాయమని మేధావి వర్గం చెప్పడం కొసమెరుపు. ఇలా అయితే ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పట్ల ఇప్పటికే ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. అధిష్టానం కూడా ఖమ్మం ఉమ్మడి జిల్లాపై దృష్టి సారించాక పోతే అధికార పార్టీ కాంగ్రెస్ కు పెద్ద నష్టం వాటిల్లడం ఖాయమని చెప్పక తప్పదు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన వర్గీలకు మాత్రమే పదవులు పంపకం జరుగుతుంది తప్ప మిగతా వారికి, నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేసిన వారికి ఎలాంటి పదవులు రాకపోవడంతో వారంతా తీవ్ర నిరాశకు గురి చేసింది. ఇప్పటికే ఆ పార్టీ లో బలమైన వర్గం ఇగ మనకు పదవులు రావటం కష్టమే అని తీవ్ర మానసిక శోభకు గురి చేస్తోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం తనకు అనుకూలంగా ఉన్న ఒకరు, ఇద్దరూ, ముగ్గురు మినహా మిగిలిన వారికి కనీసం న్యాయం చేయలేని పరిస్థితిలో ఉన్నారు అనే గుస గుసగుసలు వినిపిస్తున్నాయి. కనీసం ఎవరికైనా కష్టం వస్తే కనీసం భరోసా గా ఫోన్ కూడా చేయరు అనే అపవాదు లేకపోలేదు. క్యాడర్ ఎదురుగా వచ్చి నమస్తే పెట్టిన కనీసం పలకరింపు లేకపోవడం, కనీసం పేరు పెట్టి పిలిసిన సందర్భం కూడా మంత్రి తుమ్మల వద్ద లేదు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పునరాలోచన చేసి సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్ళితే అధికార పార్టీ కాంగ్రెస్ కు భవిష్యత్తు ఉంటుంది లేకపోతే భవిష్యత్తులో ఘోర పరాభవం ఎదురుకోక తప్పదు మరి.

# చాయ్ వాసనలో ప్రపంచం- మంజుల పత్తిపాటి

**విద్యార్థుల కనురెప్పల మాటున దాగిన**
**నిద్రను దూరం చేసి...**

చదువుల దారిలో వెలుగై నిలుస్తుంది టీ..!
మంచు కొండల్లో పహారా కాస్తున్న
సైనికుల
గుండెల్లో వేడి నింపి నూతనత్తేజాన్ని
ఇస్తుంది టీ..!

సాయంత్ర వేళలో వర్షపు తుంపరలు
మేనుపై
సంగీత కచేరి చేస్తుంటే...
తుంటరి పిల్ల గాలులు మధుర
జ్ఞాపకాలను తట్టి మేలుకొలుపుతుంటే...
నులివెచ్చని టీ గొంతులోకి జారుతుంటే..
అలసిన జీవితం మీద
ఆశలు తిరుగుబాటు చేసే..!


నక్షత్రాల పందిరి కింద
ఒక చుక్క టీ పెదవిని తాకగానే...
మంజుల కవితా కలానికి మత్తెక్కి
కాలం దాచిన మగువ చెమట
చాయ్ రంగులో కరిగిన సంధ్యలా...
ఆమె అక్షరాలు గుండెలో తిరుగుబాటు
చేసే..!

మౌనం ఎప్పుడూ ఓటమి కాదని...
గాయాల గర్భంలో గుసగుసలాడే
అక్షరానికి
ధైర్యం నేర్పింది టీ..!

ఒంటరి మనసుల అంచులపై
ఆత్మీయతగా ఆవిరై నిలిచి,
చీకటిలో చిగురించే చిన్న ఆశలా
ప్రతి హృదయంలో వెలుగై మిగిలిపోతుంది
టీ..!

టీ ప్రియులందరికీ అంతర్జాతీయ చాయ్
(మే 21) దినోత్సవ శుభాకాంక్షలు.

రచన: పత్తిపాటి మంజుల
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



# నరకంగా మారిన రాత్రి ప్రయాణం

**- ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు**

**-- సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈడి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండా పోతున్నాయి. కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొక్కజొన్న,వడ్ల కొనుగోలో మాయ జాలమే

**- ధళారీలకు కొమ్ము కాస్తున్న మద్దులపల్లి మార్కెట్ కమిటీ యంత్రాంగం**

ఖమ్మం, నేటి శుభోదయ :: మొక్కజొన్న, వరి ధాన్యం కోనుగోలు విషయంలో పెద్ద మాయాజాలం జరుగుతుంది అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా, పాలేరు నియోజక వర్గంలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధిలో గల పనిచేస్తున్న అధికార యంత్రాంగం కారణంగా అధికార పార్టీ కాంగ్రెస్, ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెడ్డ పేరు వస్తోంది. ఇక్కడ రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిన మొక్కలు, ధాన్యం విషయంలో దళారుల వ్యవస్థ రాజ్యం ఏలుతున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. దళారులు ఊర్లో లో కొనుగోలు చేసిన మొక్కజొన్న, వరి ధాన్యాన్ని బినామీ పేర్లతో రైతుల పేర్లతో పెద్ద ఎత్తున మోసం చేస్తున్న కనీసం పట్టించుకోక పోవడం శోచనీయం. మరోవైపు అనేక గ్రామాల్లో రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో దళారులకు అమ్మేసి చేతులు దులుపుకున్నారు. కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లింపులు విషయంలో కూడా తీవ్ర జాప్యం చేస్తున్నారు. మొక్కజొన్న,వడ్లను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాల్సిన అధికారులు స్పందించక పోవడం తో దళారీలను ఆశ్రయించన సందర్భాలు కూడా ఉన్నాయి. వారిని కట్టడి చేయాలని, మద్దతు ధర చెల్లించాలని,కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ఏడాది వందలాది మంది రైతులు మొక్కజొన్న , వరి ధాన్యాన్ని పండించారు. కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతవకలపై గత నెల రోజులుగా రైతాంగం ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శ లేకపోలేదు. ప్రభుత్వం సకాలంలో వరిధాన్యం, మొక్కజొన్నలు కొనుగోలు చేయకపోవడం వలన కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించకపోవడం వలన వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు లభో దిభో అంటున్నారు. అకాల వర్షాలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు తక్షణమే పంటలు కొనుగోలు చేయాలని,దళారీలను అరికట్టాలని,కొనుగోలు చేసిన పంటకు డబ్బులు చెల్లించాలని,తడిసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తరుగు పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని,కళ్ళాల్లో ఉన్న ధాన్యానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్పందించడంతో పలువురు అధికారులు జోక్యం చేసుకోని సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతోనే సరి పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ లో జరుగుతున్న అక్రమాలను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కమీషనర్ అగస్త్య





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ అగస్త్య బుధవారం ఏఈ డిఈఈ స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. 35వ డివిజన్లో పార్కును సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్కులో చేపట్టవలసిన పనులు, అవసరమైన మార్పులు, సౌకర్యాల మెరుగుదలపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. పార్కు పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. 34వ డివిజన్లో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో జరుగుతున్న రోడ్లు, డ్రెయినేజీ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా, కొలతలు, సాంకేతిక ప్రమాణాలు సక్రమంగా



పాటిస్తున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. 2వ డివిజన్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులను పరిశీలించి పనుల నాణ్యత, అమలు విధానం, కొలతలు, నిర్మాణ ప్రమాణాలను సమీక్షించారు. పనులు నిబంధనల ప్రకారం, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగే విధంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

## ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ

: జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి

– ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు. ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో




నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం కు ఎటానమస్ హోదా




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం కు స్వయం ప్రతిపత్తి హోదాను కల్పిస్తూ ఆ పత్రాన్ని బుధవారం కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రా ర్ ప్రొఫెసర్ రామచంద్రం, సిడిసి డీన్ ప్రొఫెసర్ వరలక్ష్మి ప్రిన్సిపాల్ డాక్టర్ భానోత్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బొంద్యాలు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి శంకర్ పాల్గొన్నారు. దీని పట్ల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## 25 వరకు రెండవ విడత దోస్త్ అడ్మిషన్లు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి లో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25 రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ కావడంతో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెబ్ ఆప్షన్ల కు 26వరకు అవకాశం ఉందని తెలిపారు. మొదటి దశలో రిజిస్ట్రేషన్ చేయలేకపోతే ఈ రెండవ విడత లో చేసుకోవాలని తెలిపారు. కాగా మొదటి దశ నమోదైన వారు 23 వరకు రిపోర్ట్ చేయాలని వెల్లడించారు.

## చోరీ కేసులో దొంగల అరెస్ట్....

### పోలీసులను అభినందించిన-సిపి....



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( మౌళి అర్షం)ఆత్మకూరు;నేటి శుభోదయ;మే 20: హనుమకొండ జిల్లా ,వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్ అధికారులు, పోలీసులు బుధవారం అంతర్ రాష్ట్ర, జిల్లాలకు చెందిన ఇద్దరు దోపిడి దొంగలను పట్టుకుని అరెస్టు చేశారు. పరకాల ఏసీపీ సతీష్ బాబు స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ సంతోష్ లు కలిసి విలేకరులకు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. పోలీస్ అధికారులు తెలిపిన ప్రకారం, సోమవారం 18న అర్ధరాత్రి ఆత్మకూర్ మండలంలోని గుడేపాడు 163 జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీరామాలయ దేవాలయంలో చోరీ జరిగింది. మంగళవారం స్థానిక దేవాలయం చైర్మన్ కందికొండ రఘుపతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసు అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు, గాలింపు చర్యలు చేపట్టగా ఆత్మకూరు శివారులో ఇద్దరు దోపిడీ దొంగలు, కారు నంబర్ ఏపీ 39 ఎన్ కే 1835 గల వాహనం, వారు ఆలయంలో దోచుకున్న విగ్రహాల సిల్వర్ ప్లేట్స్ సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 1040 గ్రాముల సిల్వర్ వస్తువులు సుమారు 2 లక్షల 43 వేల విలువ కలిగి ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. దొంగలు అపహరించిన 100% సామాగ్రిని పోలీసు వారు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు దొంగలు ఆంధ్రప్రదేశ్, నల్గొండ, మిర్యాలగూడ ,సూర్యాపేట, ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. వీరిపై వివిధ క్రైమ్ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు వారు వివరించారు. పట్టుబడిన ఈ దొంగలు (1)కల్లకూరి కిరణ్ అనే నిందితుడు 50 కేసుల లో ఉన్నాడని, 2)రెండవ నిందితుడు కడవకళ్ళు సందీప్ కుమార్ కూడా కలిసి వివిధ నేరాలకు పాల్పడ్డట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా 24 గంటల్లో నిందితులను పట్టుకున్న, ఆత్మకూరు పోలీసులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.



## ఆన్లైన్లో మందులు అమ్మకాలు రద్దు చేయాలి




ఏన్కూర్, నేటి శుభోదయ::న్లైన్లో మందులు అమ్మకాలు రద్దు చేయాలని మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బుధవారం దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ కార్యక్రమం విజయవంతమైందని ఆయన అన్నారు. ఏన్కూర్ మండలంలో మొత్తం 22 షాపులు ఉన్నాయని అందరూ స్వచ్ఛందంగా తమ షాపులను బంద్ చేసి బంద్ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ఆన్లైన్ అమ్మకాల వల్ల ప్రజలకు లాభాలు కంటే నష్టాలు ఎక్కువగా ఉన్నాయని తక్షణమే దాన్ని అరికట్టాలని, ప్రజలకు నాణ్యమైన క్వాలిటీ మందులను అందించే దానికోసం కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. నకిలీ మందులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అధిక ఎమ్మార్పీలను కట్టడి చేయాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడ్డానికి న్యాయమైన వ్యాపార విధానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలెపు పాపారావు, షేక్ హుస్సేన్ ఉద్దీన్, షేక్ పెంటు సాహెబ్, వంశీకృష్ణ, దొడ్డ శ్రీనివాసరావు, షేక్ జానీ ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దేవాలయాలకు -మెరుగైన వసతులు కల్పిస్తాము



రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, హనుమకొండ జిల్లా ప్రతినిధి: నేటి శుభోదయ; మే 20: శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని బుధవారం దేవాదాయ, పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖదర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్యనిర్వాహణాధికారి మంత్రికి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో భక్తులకు సరిపడా వసతులను ఇంకా కల్పిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. మంత్రి ఆలయ సందర్శన సందర్భంగా ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్

### -బండి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నిక -గౌరవ అధ్యక్షులుగా జమాల్పురి శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 20:బుధవారం నియోజకవర్గంలోని ప్రతి ఉద్యమకారులను గౌరవించుటకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు మీ కమిటీలో డి జగన్ అడ్వకేట్ జేఏసీ వేణుగోపాల్ రావు ఉక్కుల అశోక్ డాక్టర్స్ జేఏసీసుర మౌని సత్యనారాయణ ఆర్ కృష్ణ యాదవ్ మీడియా జేఏసీ మోహన్ రెడ్డి మంచాల సీనియర్ ఉద్యమకారులు అఛనా శంకర్ సీనియర్ ఉద్యమాల నాయకులు రవీందర్నాథ్ గుప్తా సీనియర్ పాత్రికేయుడు జేఏసీ నాయకులు డి సత్యనారాయణ సీనియర్ ఉద్యమ నాయకులుచిందం రఘుపతి సీనియర్ ఉద్యమ నాయకుడు నూతన గంటి శేఖర్ ప్రజాసంఘాల నాయకులు పి జగదీష్ సీనియర్ ఉద్యమ నేత మాజీ జేఏసీ చైర్మన్ పసునూరి వినోద్ గుప్తా సీనియర్ ఉద్యమ నాయకులు శెట్టి మల్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతి ఉద్యమకారునికి గుర్తింపునిచ్చి వారికి ఉద్యమ యోధులుగా గుర్తించి ఇంటి స్థలాలు అలాగే పింఛన్ విద్యా వైద్య రంగాలలో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఇబ్రహీంపట్నంలో ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్క ఉద్యమకారునికి గుర్తింపు పత్రాన్ని అందచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంచాల మండల కోఆర్డినేషన్ కమిటీని నియమించారు. అందులో ఇటికల ప్రకాష్ రెడ్డి కన్వీనర్ గా,, ఎండి జానీ పాషా,, వీరమల్ల రంజన్ గౌడ్,, కసర ముని శ్రీశైలం,మంత్రి నరసింహ,అలాగే ఇబ్రహీంపట్నం కమిటీని లో బీ సుధాకర్ గౌడ్, కట్ట



గణేష్, మడుపు గోపాల్, డాక్టర్ లింగం,, గుండ్ల మహేష్ ,,గొరిగే కృష్ణ యాదవ్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురిగి శేఖర్ గౌడ్ రాజన్న శ్రీనివాస్ రామకృష్ణ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, చెరువు కట్ట మరమ్మత్తులు ప్రారంభం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి రాజు) గ్రామ అభివృద్ధిలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో రావుట్ల లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన 5వ వార్డులో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ వ్యవస్థ మరియు చెరువు కట్ట మరమ్మత్తుల పనులను స్థానిక సర్పంచ్ కోడిగేలా రాజ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి మరియు వర్షాకాలంలో చెరువు కట్టకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి ఈ పనులు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోడిగేలా రాజ్ కుమార్ స్థానిక సర్పంచ్శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్నత్తి భూమయ్య వి.డి.సి చైర్మన్వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు



## గ్రామ పంచాయతీ కార్మికుల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్జీతాలు ఇవ్వకపోతే ఆందోళనలు తప్పవు: రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ హెచ్చరిక డీపీఓకు వినతిపత్రం సమర్పించిన యూనియన్ నాయకులు

ముఖ్య సమాచారం:గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఖజ×) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు నిజామాబాద్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) గారిని కలిసి, కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. రమేష్ మాట్లాడుతూ... గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులకు 3 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, కేవలం కొన్ని గ్రామాల్లో మాత్రమే ఒక నెల జీతం ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. 15వ ఆర్థిక సంఘం నిధుల సర్క్యులర్ను సవరించాలి: కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులను కార్మికుల జీతాలకు వాడకూడదని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ సర్క్యులర్ ఇచ్చారనే నెపంతో అధికారులు జీతాలు ఆపేస్తున్నారని, ఈ నిబంధనను సవరించి వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు.

వేధింపులు అరికట్టాలి: కొన్ని గ్రామాల్లో కొత్తగా వచ్చిన సర్పంచులు కార్మికులను ఆదివారాలు కూడా పని చేయాలని, ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని, లేదంటే ఉద్యోగాల నుండి తీసేస్తామని బెదిరిస్తున్నారని, ఇలాంటి వేధింపులు ఆపాలి వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో మురికి పనులు చేసే కార్మికులకు సబ్బులు, గ్లౌజులు, డెటాల్ వంటి రక్షణ సామాగ్రిని ప్రతి నెల తప్పనిసరిగా సరఫరా చేయాలన్నారు. అరకొర జీతాలతో పొట్ట నింపుకునే కార్మికులకు సక్రమంగా వేతనాలు అందక వారి కుటుంబాలు అనాథలుగా మారుతున్నాయని, ఈ దుస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అధికారులు స్పందించి నెలనెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించకపోతే, గత్యంతరం లేక పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకురాలు వి. సత్తెవ్వ, నిజామాబాద్ రూరల్ - కామారెడ్డి సంయుక్త జిల్లా నాయకులు అరవింద్, ధర్పల్లి మండల అధ్యక్షులు ఒడ్డెటి ఆశన్న, సిరికొండ మండల అధ్యక్షులు కె. రాజన్న, మండల నాయకులు టి. జగన్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ ఫేక్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతుండు

– కొడుకు కేసుపై కీలక వ్యాఖ్యలు

– బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు




హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో బీజేపీ పోరాటమే కీలక పాత్ర పోషించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పుడు అదే కక్షతోనే గులాబీ నేతలు తన పదవి పోవాలని కోరుకుంటున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన హైదరాబాద్లో మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ కుట్రలో భాగంగానే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒక్క లోక్సభ ఎంపీ కూడా లేని బీఆర్ఎస్ పార్టీ దయాదాక్షిణ్యాలపై మోదీ ప్రభుత్వం నడవడం లేదని కామెంట్ చేశారు. ఇక కేటీఆర్ ఓ 'ఫేక్ మీడియా ఫ్యాక్టరీ'ని నడుపుతున్నారని, సోషల్ మీడియా వేదికగా తనపై తప్పుడు వార్తలను ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. కొంత మంది స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని, కొత్త పార్టీ పెడతానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు తానేంటో, తన నిజాయితీ ఏంటో బాగా తెలుసని ఆయన స్పష్టం చేశారు.

– కొడుకు కేసుపై కీలక వ్యాఖ్యలు

తన కుమారుడికి సంబంధించిన వివాదంపై బండి సంజయ్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పు చేస్తే కన్న కొడుకునైనా సరే పోలీసులకు అప్పగించిన చరిత్ర తనదని అన్నారు. అయితే, ప్రస్తుతం ఈ కేసు హైకోర్టు పరిధిలో ఉన్నందున, చట్టాన్ని గౌరవిస్తూ ఈ అంశంపై ఇప్పుడు ఎక్కువగా మాట్లాడలేనని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిలు రాజమౌళికి పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సమాచార,పౌర సంబంధాల శాఖ మాజీ డైరెక్టర్ రాజమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం జమ్మిబండలోని శ్రీరక్ష హాస్పిటల్ వారి రిహాబ్ బుద్ధలో ప్రముఖ డాక్టర్ జీ.వెంకటేశ్వర్లు (జీవీ) పర్యవేక్షణలో వైద్య సేవలు పొందు తున్నారు. ఈ సమాచారం తెలిసి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావులు ఖమ్మం అడ్వకేట్స్ జేఏసీ చైర్మన్ ఛైర్మన్ బిచ్చాల తిరుమలరావుతో కలిసి బుధవారం మధ్యాహ్నం రిహాబ్ బుద్ధలో రాజమౌళిని పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని రవిచంద్ర, రవీందర్ రావు, తిరుమలరావులు ఆకాంక్షించారు.

## టెక్స్టైల్ పార్క్లో 3,400 ఉద్యోగాలు..!

### దరఖాస్తుల స్వీకరణకు కలెక్టర్ ఆదేశం...

### గత సర్కార్ కృషేనన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి అర్షం):కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో 3400 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు వరంగల్ కలెక్టర్ ప్రకటించడం పట్ల, పరకాల మాజీ ఎమ్మెల్యే చర్ల ధర్మారెడ్డి సంతోషం వ్యక్తపరిచారు. బుధవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ..పరకాల నియోజకవర్గ అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో చేసిన కృషి ఫలితంగానే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని ఆయన పేర్కొన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి తీసుకువచ్చిన పరిశ్రమల కారణంగా వేలాది ఉద్యోగ అవకాశాలు యువతకు అందుబాటులోకి వచ్చాయి అని ఆయన ప్రత్యేకంగా చెప్పుకొచ్చారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ద్వారా కేవలం ఉద్యోగాలే కాకుండా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని చల్లా ధర్మారెడ్డి అభిప్రాయపడ్డారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో టెక్స్టైల్ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఉందని, ఇది పరకాల ప్రాంత సామాజిక-ఆర్థిక పరిస్థితులను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన యువతి యువకులు ఈ అవకాశాన్ని, సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలి అని చల్లా ధర్మారెడ్డి గారు పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధి, స్థానిక యువత సంక్షేమం, పరిశ్రమల విస్తరణ కోసం భవిష్యత్తులో కూడా తన కృషి కొనసాగుతుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

**– సమస్యలను ఇకనైనా పరిష్కరించండి**

**– రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్**

**– రాష్ట్ర కేబినెట్ లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లభించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా, సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళస్థలాలు6 కేటాయించాలని ఆయన కోరారు.

# ఉపాధి హామీ పని వద్ద జరిగే ప్రమాదాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవాలి

**–వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య**

**–ఉపాధి పనిచేస్తూ ప్రమాదవాషత్తు కాలు విరిగిన వైనం.**

**–కొండాపురం యాదమ్మను ప్రభుత్వం ఆదుకోవాలి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 20: బుధవారం యాచారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రోజు వారీగా కొండాపురం యాదమ్మ ఉపాధిమీ పనికి పోయి బాల్వలా కుప్ప రాళ్ళల్లో సి సి టి పనిచేస్తున్న సందర్భంగా ఆకస్మాత్తుగా కాలు జారీ కింద పడి పోవడంతో కుడి కాలు తొడలో కాలు విరిగింది మాల్ లో ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య కొత్త పల్లి మాజీ ఉప సర్పంచి వ్యకాస మండల కావాలి జగన్ విప్లవ్ కుమార్ బి సత్తనారి యాదయ్య రాములు అబ్బయ్య శివ తో కలిసి యాదమ్మను పరమర్శించడం జరిగింది ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కొండాపురం యాదమ్మ కుటుంబానికి పెద్ద దిక్కు రెక్కడితే గాని డొక్కానిండని కుటుంబం వారిది కాలు విరిగి పోవడం వలన కుటుంబం విదిన పడింది కావున ప్రభుత్వం యాదమ్మ వైద్య ఖర్చులు మొత్తం భరించి కుటుంబన్ని ఆదుకోవాలి.బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసి వేయాలనే కుట్రలో భాగంగా నే పనిప్రదేశాలల్లో మెడికల్ కిట్టు తేవడం లేదు తీవ్రమైన ఎర్రటి ఎండలు వున్నా కనీసం మంచి నీళ్లు ఇవ్వడం లేదు నీడా లేదు ఎండ తీవ్రత నుండి కూలీలకు వడ దెబ్బ కొట్టకుండా ఓవారేస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదు పని చేసిన కూలి డబ్బులు సకాలంలో రావడం లేదు 2 పూటలా ఫొటోల కోసం కూలీలను ఎర్రటి ఎండలో పని చేపిస్తున్నారు నీడా కూడా కల్పించే పరిస్థితి లేదు కాబట్టి అధికారులు స్పందించి యాదమ్మ కుటుంబన్ని ఆదుకోవాలి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి.

# మహిళ హత్య కేసు ను చేధించిన పోలీసులు

**– మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి**



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో మే 15 న జరిగిన మహిళ హత్య కేసును మధిర రూరల్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. కేసు వివరాల ప్రకారం... మే 16 న గోపిశెట్టి సాయిరామ్ అలియాస్ సాయి అనే వ్యక్తి తన అక్క గోపిశెట్టి కల్పన (28), నివాసం మేడూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, కనిపించడం లేదని కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజు లాగే మే 15 న ఉదయం మేడూరు నుండి మధిరకు విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆ రోజు కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందిందని, అదే రోజు యార్లగడ్డ చెన్నారావు అనే వ్యక్తి ‘మీ అక్క నా దగ్గర ఉంది, మాట్లాడుకోవాలి’ అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైందని తెలిపారు. ఆమె మెడ, నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. మధిర రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు అలియాస్ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి, మృతురాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైందన్నారు. వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు అనంతరం నిందితుడు కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడుని అదుపులోకి తీసుకోడం జరిగిందని తెలిపారు. మే 15 న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో, కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు.మే 20 న అంబరుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి, అనంతరం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు. వ్యక్తిగత సంబంధాల పేరుతో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏకాంత ప్రాంతాలకు వెళ్లడం, వ్యక్తిగత విషయాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులను నివారించాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మధు, మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్బంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం




ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు. అదే విధంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్,మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై లు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించిన కల్లూరు డిప్యూటీ డిఎంహెచ్వో



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండల పరిధిలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కల్లూరు డిప్యూటీ డి ఎం హెచ్వో డాక్టర్ ప్రదీప్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ పి వి వాక్సినేషన్ పురోగతి గురించి ,సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, సూపర్వైజర్, వైద్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం కూడా నేరమే

**: ఏసిపి రమణమూర్తి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వీహెచ్ పి ,హిందూ వాహిని, బజరంగ్ దళ్, గో రక్షణ కమిటీ తో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# చరిత్ర తిరగరాయాలి కేసిఆర్‌ను సీఎం చేయాలి

**– పార్టీ సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా పని చేయాలి : మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని కార్యకర్తలు, నాయకులే బలగమని అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఖమ్మంలోని తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన ఖమ్మం, మధిర, వైరా, ఇల్లందు నియోజకవర్గాల సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలతో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని కొనియాడారు. మరల చరిత్ర తిరగరాసి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. లక్షలాది మంది కార్యకర్తల బలం ఒక్క బీఆర్ఎస్ పార్టీకే సొంతమన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో తాను తొలి ఓటు వేశానని, ఆ సందర్భానికి కేసీఆర్ సాక్షిగా ఉన్నారని గుర్తుచేశారు. గత రెండు దశాబ్దాలుగా ఉద్యమకారులు, కార్యకర్తలు, నాయకులు పార్టీకి అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. జిల్లాలో 10కు 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవడం అవసరమని, అందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతను చైతన్యవంతం చేయాలని, మండల ఇంచార్జ్‌లకు భవిష్యత్‌లో పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎలాంటి కష్టాల్లో ఉన్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పదవులు లేకపోయినా సేవలందిస్తున్న వారికి పార్టీ తగిన గుర్తింపు, అవకాశాలు కలిపిస్తుందని పేర్కొన్నారు.



పార్టీ సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, దిండిగల రాజేందర్, ఖమర్, మంజుల, గిరిబాబు, మండల, పట్టణ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# ఆనాటి మాజీ ఎమ్మెల్యే దూరదృష్టి...

## ఈనాడు మూగజీవాలకు నెలువైన పెద్దమారూర్ ఊట కుంట

**మండుటెండల్లో మూగజీవాల ‘జల’సందడి...**

**పెద్దమారుర్ ఊటకుంట పశువుల దాహాలకు తోడ్పాటు నాటి మండుటెండలో...**

**ఊట కుంటలో మూగజీవాలు సేదతీరుతున్న వైనం!**



వనపర్తి జిల్లాచిన్నంబావి, మే 20: (నేటి శోభోధయం)ఈ మే నెల మండుటెండల తీవ్రతకు మనుషులతో పాటు మూగజీవాలు సైతం అల్లాడిపోతున్న వేళ... వనపర్తి జిల్లా చిన్నం బావి మండల పరిధిలోని పెద్దమరూర్ గ్రామంలోని ఊటకుంట పశువుల పాలిట కల్పవల్లిగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కటికనేని మధుసూదన్ రావు (1994–1999) హయాంలో దూరదృష్టితో నిర్మించిన ఈ చారిత్రక కుంట, కాలక్రమేణా పూడిపోయింది. అయితే, ఎండకాలంలో పశువుల దాహం కష్టాలను తీర్చాలనే సంకల్పంతో సుమారు మూడు సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకం కింద ప్రత్యేక చొరవతో చేపట్టిన పూడికతీత పనులు నేడు వందలాది మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్నాయి. చుట్టుపక్కల ఎండలు మండిపోతున్నా ఈ కుంటలో నీరు సమృద్ధిగా నిల్వ ఉండటంతో... ఎండ తాపానికి తట్టుకోలేక వస్తున్న గేదెలు, పశువులు నీటిలో మునుగుతూ దాహం తీర్చుకుంటూ హాయిగా సేదతీరుతున్నాయి. నాడు ప్రజాప్రతినిధి వేసిన పునాదికి, నేడు క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ ద్వారా అందించిన పునరుద్ధరణ తోడవడంతోనే ఈ కరవు కాలంలోనూ మూగజీవాల ముఖాల్లో ఇంతటి తృప్తి కనిపిస్తోందని, నాడు పూడికతీత పనులు పెట్టించిన వారి సామాజిక బాధ్యత ఈనాడు సార్థకమైందని పల్లె జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఎంపిజె సభ్యులకు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ఉద్యోగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ ఎంపిజె సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ఇరువురు సభ్యులకు స్థానిక ఎంపిజె కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిజె జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన సయ్యద్ నాసర్ అహ్మద్ ఇటీవల ఎంపీడీఓ కార్యాలయ సూపరిండెంట్ పదవి నుండి, ఎంపిజె జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగిన ఎండి రజబ్ అలీ రిక్కా బజార్ పాఠశాల ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలతో పాటు సామాజిక బాధ్యతను సమర్థంగా నిర్వర్తించిన నాసర్ అహ్మద్, రజబ్ అలీ లు సంస్థకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలోనూ, సంఘ సేవలోనూ వారు చూపిన నిబద్ధత యువతకు మార్గదర్శకమని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన సయ్యద్ నాసర్ అహ్మద్, ఎండి రజబ్ అలీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఇకపై పూర్తి సమయాన్ని ఎంపిజె సంస్థ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కేటాయిస్తూ సేవలు అందిస్తామని తెలిపారు. సంస్థ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిజె ఉపాధ్యక్షులు ఎండి జహీర్, కోశాధికారి ఎండి హకీమ్, కార్యదర్శులు బి. సతీష్, సయ్యద్ రఫీక్, సభ్యులు షేక్ హుసేన్ మియా, ఎండి మహిముద్, ఎండి అహ్మద్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలో పలు గ్రామాలలో

## విద్యుత్ అంతరాయం రంగంలోకి మహేశ్వరం ఏఈ చక్రపాణి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మహేశ్వరం ఏ ఈ చక్రపాణి మాట్లాడుతూ పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం వర్షంతో పాటు ఈదురుగాలులు రావడంతో రోడ్లపై చెట్ల కొమ్మలు విరిగిపోవడంతో వెంటనే స్పందించి అర్ధరాత్రి దగ్గరుండి పనులు చేయించారు.. తాను సైతం స్వయంగా సేవలు చెట్ల కొమ్మలు తీసివేయడం లాంటివి చేయడం జరిగింది . రాత్రికి రాత్రే కరెంటు తీగలు తెగి పడడంతో వెంటనే వాటిని సరి చేయడం జరిగింది అన్నారు అంతే కాకుండా 8 విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో లైన్ తెగిపోవడం భారీ వృక్షాలు లైన్లో పైన పడిన వెంటనే తొలగించామని తెలియజేశారు అర్ధరాత్రి సమయంలో వెంటనే స్పందించి సిబ్బందితోపాటు మహేశ్వరం ఏ ఈ చక్రపాణి రాత్రి సమయంలో తీవ్రంగా కృషి చేశారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు మహేశ్వరం ప్రజానీకం తెలియజేశారు

# భద్రాద్రి రాముడు ఆశీస్సులు ఆ తారక రాముడికి ఎల్లప్పుడూ ఉంటాయి

**ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా టీం తారక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 20,( నేటి శుభోదయం),భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డు, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదిన వేడుకలు టీం తారక్ భద్రాచలం అధ్యక్ష కార్యదర్శులు గరిమెళ్ళ సాయి కిరణ్, బాచినేని మణిదీప్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం నిరుపేద 20 కుటుంబాలకు 20 వేలు విలువచేసిన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా కార్యదర్శి ఎస్.కె అజీమ్, టీం తారక్ గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్ పాల్గొని మాట్లాడుతూ... భద్రాద్రి రాముడు ఆశీస్సులు ఆ తారక రాముడికి ఎల్లప్పుడూ ఉంటాయి. ఎటువంటి వృధా ఖర్చులు చేయకుండా ఎన్టీఆర్ అడుగుజాడల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మా అభిమాన నాయకుడు ఎన్టీఆర్ తప్పకుండా సీఎం అవుతాడు. మంగళవారం రిలీజ్ అయిన డ్రాగన్ టీజర్ ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకుంది. సినిమా కోసం అభిమానులందరం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. రానున్న రోజుల్లో ఎన్టీఆర్ అభిమానులుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అనుకుంటున్నాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాచినేని అనిల్, రజాక్,అడ్వకేట్ మోహన్ కృష్ణ , తీగల అరవింద్, హీరో షోరూం దుర్గ , ముక్కరభోయిన సత్య సాయి శ్రీనివాస్, రెడ్డిపాలెం కిరణ్, సిహెచ్ రాంబాబు టీం తారక్ అభిమానులు పాల్గొన్నారు.

# సంతోష్ చిత్రాలలో సంతోషం జ్ఞానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత , చిత్రకళ ఆచార్యులు, ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ,సాంఘిక సంక్షేమ గురుకుల పూర్వ విద్యార్థి జ్ఞానం సంతోష్ కుమార్ గీసిన చిత్రాలు ద్వారా సంతోషం జ్ఞానం లభిస్తున్నాయి . సంతోష్ కుంచె నుంచి జాలువారిన చిత్రాలు సృజనాత్మకతతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేస్తాయి . ఆయన గీసిన చిత్రాలు సజీవ నేస్తాలుగా అందరినీ పలకరిస్తాయి. సంతోష్ చిత్రాలలో ప్రకృతి రమణీయత హాయ్ నిస్తోంది. కాళోజీ నారాయణరావు కూర్చొని పేపర్ చదువుతున్న చిత్రం ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, మదర్ తెరిసా, వివేకానందుడు, గౌతమ బుద్ధుడు తదితర చిత్రాలు మన కర్తవ్యాన్ని బోధిస్తున్నాయి.తెల్లవారుజామున పల్లెల్లోని అందాలు , కుటుంబ సభ్యుల అనుబంధాలు , మాతృమూర్తుల ఔన్నత్యం, సూర్యుని లేలేత కిరణాలు, వనాల సౌందర్యం, జల వనరుల సోయగాలు, కొండ కోనల అందచందాలు, మూగజీవుల సయ్యాటలు, గిరిజన సాంప్రదాయాలు, చరమాంకం లో వృద్ధుల జీవనస్థితి, మహనీయుల పలకరింపులు , ప్రముఖ వ్యక్తుల సజీవ జీవన సాక్ష్యం, తల్లి బిడ్డల ఆత్మీయ స్పర్శ, అక్క తమ్ముడు ఆలనా పాలనా,ప్రకృతి మాత ఆత్మీయత తో కూడిన చిత్రాలు ఎన్నెన్నో వాస్తవ రూపాలను ఆవిష్కరిస్తున్నాయి. అంతేకాకుండా సంతోష్ చిత్రాలు భ్రూణ హత్యలపై , బాలికలు, మహిళలపై వేధింపులు పై , ప్రకృతి విధ్వంసం పై, సామాజిక



సమస్యలపై , వ్యవసాయ అవరోధాలపై హెచ్చరికలు చేస్తూ సమస్యా పరిష్కారానికి చైతన్యం నింపుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వెంకటాపురం మండలం ఉప్పేడు వీరాపురం గ్రామానికి చెందిన జ్ఞానం సంతోష్ కుమార్ గురువులు పి శివశంకర వరప్రసాద్, బీర శ్రీనివాస్ ప్రోత్సాహంతో అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చేరి ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అన్నపురెడ్డిపల్లి గురుకుల విద్యాలయం సంతోష్ ను కన్నతల్లిలా ఆదరించింది. గురుకుల డ్రాయింగ్ టీచర్ ఓంకారం శ్రీధర్ రాజు శిక్షణలో చిత్రాలు గీయడం నేర్చుకుని శ్రీధర్ రాజు స్ఫూర్తితో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని పలు చిత్రకళా ప్రదర్శనలలో చిత్రాలు గీసి జాతీయ, రాష్ట్రస్థాయి బహుమతులను సొంతం చేసుకున్నారు. ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్



ఆర్ లో డిగ్రీ అనంతరం ఎంఎస్సీ బీఈడీ , డ్రాయింగ్ టిటిసి పూర్తిచేసి 2010 నుంచి పలు ప్రవేటు పాఠశాలల్లో , గురుకుల విద్యాలయాలలో చిత్రకళ ఆచార్యులుగా వేలాదిమంది విద్యార్థులకు చిత్రకళలో నైపుణ్యాలు పెంచి తీర్చిదిద్దారు. ప్రస్తుతం సంతోష్ ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టెమ్స్ పార్క్ రెజోనెన్స్ పాఠశాలలో డైరెక్టర్ల సంపూర్ణ సహకారంతో సంతోష్ కుమార్ చిత్రకళా ఆచార్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాక ప్రత్యేక చిత్ర కళా కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను మనదేశ , తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేసేలా దృఢ సంకల్పంతో జ్ఞానం సంతోష్ కుమార్ కృషి చేస్తున్నారు.

### సీఎంలు వైయస్సార్, చంద్రబాబు నాయుడు, మంత్రులు .పొంగులేటి, తుమ్మల, దుదిళ్ళ శ్రీధర్ బాబు ల నుంచి పురస్కారాలు

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల నుంచి జ్ఞానం సంతోష్ ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు. 2008 సంవత్సరంలో వరంగల్ జిల్లా మరిపెడ బంగ్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రారంభోత్సవానికి హాజరైన అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గురుకుల ప్రాంగణంలో జ్ఞానం సంతోష్ 60 చిత్రాలతో ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను తిలకించి ప్రశంసించి పురస్కారాన్ని అందజేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2025 మే లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో గ్రేట్ ఇండియన్ స్టాచ్యూస్ ఆఫ్ అబ్దుల్ కలాం విగ్రహ ఏర్పాటు కార్యక్రమంలో సంతోష్ చిత్రకళను మెచ్చుకొని సంతోష్ కు పురస్కారాన్ని అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు లు సంతోష్ ఏర్పాటు చేసిన పలు చిత్రకళ ప్రదర్శనలను తిలకించి అభినందించి పురస్కారాలను అందజేశారు. మాజీ మంత్రులు రెడ్యానాయక్, పద్మా దేవేందర్ , హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యేలు , చీఫ్ సెక్రటరీలు, గురుకుల రాష్ట్ర సెక్రటరీలు, కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, పోలీస్ సూపర్డెంట్ల చేతుల మీదుగా సంతోష్ పలు పురస్కారాలను అందుకోవడం ఆయన చిత్రకళ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తున్నది.

### - రంగురంగుల ఇసుకతో వేసిన ప్రపంచ పటానికి గిన్నిస్ బుక్ రికార్డు

జ్ఞానం సంతోష్ కుమార్ చిత్రకళలో పెన్సిల్, పెయింటింగ్, పోర్ట్రెడ్ లతో అద్భుతాలు సృష్టించడమే కాకుండా రంగురంగుల ఇసుకతోను పలు అద్భుత చిత్రకళాఖండాలను సృష్టించారు. 2017 సంవత్సరం హైదరాబాద్ లోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఒక లక్ష చదరపు అడుగులలో కలర్స్ సాండ్ తో గీచిన 195 దేశాల ప్రపంచ పటానికి సంతోష్ కు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. 2019 జనవరి 25 న సిద్దిపేటలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దేశంలోనే అతిపెద్ద ఈవీఎం కలర్ సాండ్ పెయింటింగ్ ను 100 మీటర్ల భారతదేశ పటంలో 75 మీటర్ల ఈవీఎం కలర్ సాండ్ పెయింటింగ్ సంతోష్ ప్రతిభకు దర్పణంగా నిలిచింది. 2016లో వరంగల్ రాయపర్తి టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ ప్రారంభోత్సవం సందర్భంగా సంతోష్ గీసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆరు అడుగుల ఆయిల్ పెయింటింగ్ కు, ఖమ్మం పెవెలియన్ గ్రౌండ్లో రంగురంగుల ఇసుకతో గీసిన ఆరడుగుల అబ్దుల్ కలాం చిత్రానికి సర్వత్ర అభినందనలు వెల్లువెత్తాయి. జ్ఞానం సంతోష్ కుమార్ సొంతంగా తన మిత్ర బృందంతో కలిసి చిత్రకళ ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేసి నూతన ఆర్టిస్టులకు , విద్యార్థులకు , యువతకు దిశా నిర్దేశం చేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకే అరుదైన గౌరవం తీసుకుని వస్తున్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ



( నేటి శుభోదయ),శామీర్ పేట, మే 20:అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ మరియు 8వ వార్డుల్లో మంజూరైన మూడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలకు బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు శాశ్వత గృహ సౌకర్యం అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కె. శిరీష కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్రెడ్డి హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ వెంకటేష్‌తో పాటు గ్రామస్తులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన పేద కుటుంబానికి స్వంత ఇంటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులకు సూచించారు.మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.20ఎస్ ఎమ్ పి టి 1 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తోపాటు కమిషనర్ వెంకట్ రెడ్డి తదితరులు

## పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాల పై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 20,( నేటి శుభోదయ),జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్



స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్ కుమార్,ఎస్సైలు టి.నాగరాజు జీ.విజయ, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌదర్పల్లి,శ్రీనివాస్ రెడ్డి (రాగి అంబలి)పంపిణి

**-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం**




నేటిశుభోదయ:తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర చౌదర్పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్బంగా (రాగి అంబలి)పంపిణి,చెయ్యడం జరిగింది. వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, విజయ్ యాదవ్,సుదర్శన్,సదక్,కృష్ణ య్య,పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## అద్రాస్పల్లిలో సామరస్యానికి చేయి కలిపిన గ్రామస్తులు

**ఆలయ ఉత్సవాల్లో వివక్షకు తావులేదని ఏకగ్రీవ తీర్మానం**



శామీర్ పేట, మే 20:మేడ్చల్ జిల్లా అద్రాస్పల్లి గ్రామంలో ఇటీవల శ్రీరామ నవమి కల్యాణ కార్యక్రమం సందర్భంగా దళితులకు అవమానం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో బుధవారం గ్రామంలోని శ్రీరామాలయంలో సామరస్య సమావేశం ఉద్రిక్తతల మధ్య ప్రశాంతంగా ముగిసింది. గ్రామంలో శాంతి భద్రతలు దృష్ట్యా పోలీసుల పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఇరువర్గాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొని ఇకముందు గ్రామంలో జరిగే అన్ని పండుగలు, ఆలయ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా పరస్పర గౌరవంతో నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ఆలయ ప్రవేశం, పూజా కార్యక్రమాలు లేదా ఉత్సవాల్లో ఎలాంటి వివక్షకు తావు ఇవ్వబోమని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి ముగ్గురిపై నమోదైన అట్రాసిటీస్ కేసులను వెనక్కి తీసుకునేందుకు కూడా ఇరువర్గాలు అంగీకరిస్తూ సంయుక్తంగా సంతకాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామంలో శాంతి సామరస్యాలు నెలకొల్పేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పెద్దలు సూచించారు.ముందస్తు సమాచారంతో నిర్వహించిన ఈ విచారణకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ హాజరయ్యారు. బిట్ల వెంకటేశ్వర్లు, ధనరాజ్ నాయక్, పాకాల అశోక్, రామ్మోహన్, పురపాలక సంఘ చైర్మన్ జాము రవి, కౌన్సిలర్లు పులి ప్రభాకర్, అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ నాగేశ్వరాచారి, డీఎస్‌సీడీఓ జి. వినోద్ కుమార్, జవహర్‌నగర్ ఏసీపీ, తహసీల్దార్, శామీర్‌పేట్ సీఐ, ఏఎస్‌సీడీఓ మేడ్చల్‌తో పాటు ఇరువర్గాల కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం

**-ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**
**-ప్రత్యేక ధన్య వాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు ఎద్మ నరేందర్ రెడ్డి -అందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 20:మంచాల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన మంచాల గ్రామానికి చెందిన ఎద్మ నరేందర్ రెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో కలిసి పెద్ద ఎ త్తున తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ఆఫీస్ చేరుకొని ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగా రినిమర్యాదపూర్వకంగా కలిసి మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గానియమించినం దుకు ఎమ్మెల్యేగారిని శాలువతో ఘనంగాసన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈసం దర్భంగా ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కొత్తగా నియమితులైన మండలఅధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం ప్రజలదగ్గరికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ప్ర చారం చేయాలి అని అన్నారు మంచాల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టి కాం గ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చిరాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో మనసత్తా ఏమిటో చూపించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎద్మ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఉన్ననమ్మకంతో నన్ను మండల అధ్యక్షుడిగా నియమించినందుకు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అ ధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డికి భువనగిరి పార్లమెంట్ సభ్యు డు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రయువజన నాయకుడు మల్ రెడ్డి అభి షేక్ రెడ్డికి పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మంచాల మండలంలో కాంగ్రెస్ పా ర్టీ బలోపేతంపై దృష్టి పెట్టి ప్రతి గ్రామంలో గ్రామకమిటీ ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాను ప్రభు త్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి మన ప్రభుత్వం చేసే గొప్పపాలన గురించి ప్రజలకు ప్రచారం చేస్తానునాపై ఉన్న నమ్మకంతో పదవి ఇ చ్చిన పెద్దల నమ్మకని వొమ్ము చేయకుండా నమ్మకంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటాను అని అన్నారు కార్యక్రమంలో మంచాల మండలం వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మహిళా కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ కల్పన కాగజ్ ఘట్ సర్పంచ్ శిల్పారెడ్డి సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ వింజమూరి ప్రేమకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు వేణుగోపాలరావు జెనిగే వెంకటేష్ యాదవ్ వింజమూరి రాంరెడ్డి రెడ్డి మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగం గౌడ్ మాజీ సర్పంచ్ సుంకరి పండరినాథ్ గౌడ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి బైరాక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య నోముల మాజీ ఎంపీటీసీ జయనాదం మంచాల మండలంయూత్ కాం గ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతిరామ్ నాయక్ రామ చంద్రయ్య లోయపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మాధగోని శివశంకర్ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ మంచాల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ నోముల అధ్యక్షుడు పల్లటి రవి చెన్నారెడ్డి గూడా అధ్యక్షుడు పగడాల శ్రీశైలం బద్దుల బాలరాజు యాదవ్ నాయకులుకరింగ్ జంగయ్యగౌడ్ జెనిగే కొమురయ్య యాదవ్ రావుల భాష గుడ్డి మల్లచంద్రయ్య ముదిరాజ్ మార గోని మాసయ్యగౌడ్ అంతటి రాజుగౌడ్ మెగావత్ లక్ష్మణ్ నాయక్ తాళ్లపల్లిగూడా గణేష్ మరల క్ష్మన్ చిందం శ్రీశైలం పాలకుర్ల శేఖర్ గౌడ్ నర్సింగ్ వెంకటరమణ గౌడ్ నేనావత్ రాజునాయక్ నర్సింగ్ శేఖర్ గౌడ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు




వర్గల్, 20 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నెంటూరు (రాంసాగర్ పల్లి) గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పెద్దమ్మతల్లి కళ్యాణ వేడుకలను రంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాలను చేపట్టారు ఈ కళ్యాణ మహోత్సవ వేడుకకు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు సహకరించిన ముదిరాజ్ కుల సంఘ బాంధవులకు గ్రామస్తులకు వివిధ పార్టీల నాయకులకు ధన్యవాదాలు అని పెద్దమ్మతల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించి అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. ముదిరాజ్ నాయకులు ఐక్యతతో అధికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శేఖర్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పాండు, మరియు ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ముదిరాజ్ కుల బంధువులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు, చిన్నారులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



నేరెడ్ మెట్ , మే 20:నేటి శుభోదయ.:సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తోందని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన సీతాలక్ష్మికి రూ.9,500 అందజేశారు. అల్వాల్ డివిజన్‌లో నిహారికకు రూ.31,500, గోవింద్‌రాజ్‌కు రూ.60 వేల, శ్రీలక్ష్మికి రూ.60 వేల చెక్కులు పంపిణీ చేశారు. వెంకటాపురం డివిజన్‌లో ప్రియ అగర్వాల్‌కు రూ.42,500, నరసింహకు రూ.40,500, గౌతం బాబుకు రూ.60 వేల, జ్యోతి వెంకటేష్‌కు రూ.19 వేల, వడ్ల పనీంద్రాచారికి రూ.48 వేల మంజూరయ్యాయి.నేరేడ్మెట్ డివిజన్‌లో శశికుమార్‌కు రూ.29 వేల, విజయ్ భాస్కర్ రెడ్డికి రూ.23 వేల, విశాలాక్షికి రూ.60 వేల, ప్రమీలకు రూ.60 వేల, షకీరా బికి రూ.27,500, శిరీషకు రూ.31 వేల, బాలగోవింద్‌కు రూ.60 వేల చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, కారం చాంద్, చిందం శ్రీనివాస్, శంకర్ రావు, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, శరణ్ గిరి, రాజేష్ గౌడ్, నవీన్ రాజు, కుమార్, గంగాధర్, ప్రశాంత్ రెడ్డి, విక్రమ్ శోభా తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా మెడికల్ షాపుల బంద్ స్వచ్ఛందం!







నేటి శుభోదయ కూకట్పల్లి:ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం (మే 20న) నిర్వహించిన ఒక రోజు మెడికల్ షాప్స్ బంద్ బాలానగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్ ఫార్మసీల విధానాన్ని నిరసిస్తూ వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు.ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల సాంప్రదాయ రిటైల్ ఔషధ రంగానికి జరుగుతున్న భారీ నష్టాలను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్ వేదికలపై నిషేధిత డ్రగ్స్ (మందులు) విక్రయాలు బహిరంగంగా సాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (ఐజాూ) ఎప్పుడో నిషేధించిన మందులు కూడా ఆన్‌లైన్‌లో సులభంగా లభిస్తున్నాయని, ఇలాంటి అక్రమ విక్రయాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.బంద్ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కమిటీ ప్రతినిధులు కోశాధికారి నాగరాజు నేతృత్వంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బంద్ ఉద్దేశాలను, నిరసన వివరాలను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన సీఐ నర్సింహా రాజు.. అత్యవసర వైద్య సేవల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతియుత వాతావరణంలో నిరసనలు తెలపాలని అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు.ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షుడు వి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం శ్రీనివాస్, కైసేర్, సభ్యులు వెంకట్, వెంకటేష్, బాలానగర్ ఔషధ వ్యాపారులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై విచారణలో పారదర్శకత ఉండాలి: నగర సీపీ సన్‌ప్రీత్ సింగ్



వరంగల్ ప్రతినిధి : మే 20 (నేటి శుభోదయ): వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.. స్టేషన్ అధికారులు ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు.బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు.ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ.. రిసెప్షన్ విభాగం, ఐటీ సిబ్బంది పనితీరు, ఇతర పోలీసు సిబ్బంది విధుల నిర్వహణపై ఆరా తీశారు.అంతేకాదు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు.. రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలు, పెండింగ్ కేసుల నమోదు పత్రాలను పరిశీలించి పలు సూచనలు కూడా చేశారు.అలాగే స్టేషన్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.."ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శిస్తూ



శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని సూచించారు"."ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలి అని.. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి అని" తెలిపారు.అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాలలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు రాకేష్ రెడ్డి.. మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

**: ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్**



చింతూరు, నేటి శుభోదయ ::: స్థానిక ఐటిడిఏ చింతూరు సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మొత్తం 61 అర్జీలు స్వీకరించబడినట్లు తెలియజేస్తూ, వాటిని ఆన్‌లైన్ ద్వారా సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా, సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం అందించడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అర్జీలను హేతుబద్ధంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరైన పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో శ్రీమతి . సిహెచ్ రామతులసి, జి. మురళి ( ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), పి. దేవరాజు ( జిసిసి డిఎం ), డా. యు. వెంకటేశ్వర్లు (అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ)లితో పాటు నాలుగు మండలాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎంపీడీఓ లు, తహసీల్దారులు, సీడీపీఓ లు, ఎం ఈ ఓ లు, యం ఎ ఓ లు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఏపీఎం లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమానికి హాజరైన అర్జీదారుల కోసం పథక నిర్వహణ అధికారులు చల్లని మజ్జిగ పానీయాన్ని ఏర్పాటు చేయగా, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## చట్టి గ్రామపంచాయతీ పరిధిలో జనజాతీయ గరిమ ఉత్సవ్

**- జన భాగీదారి అభియాన్ వారోత్సవాలు నిర్వహణ**




చింతూరు, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు మండలం చట్టి గ్రామపంచాయతీ పరిధిలో గల సంఘం ఆఫీసు సమీపాన ఉపాధి శ్రామికుల ద్వారా జరిగే చెరువు త్రవ్వకం జరిగే ప్రదేశం వద్ద జనజాతీయ గరిమ ఉత్సవ్ - జన భాగీదారి అభియాన్ వారోత్సవాలలో భాగంగా మెడికల్ క్యాంప్, అవగాహనా సభ నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో చట్టి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి మహ్మద్ ఆలీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామస్థాయిలో అమలవుతున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ఇంకా అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అమలు కానట్లయితే వారి వివరాలను తెలియజేయాలని పేర్కొన్నారు. పెసా కమిటీ, ఉపాధ్యక్షులు తుర్రం చిన ముత్తయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న విద్య ,వైద్య సదుపాయాలను అందిపుచ్చుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. చట్టిగ్రామ పెసా కమిటీ కార్యదర్శి పొడియం రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హక్కులను అవకాశాలను కల్పించిందని వాటిని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని తమ హక్కుల పరిరక్షణకు గ్రామసభల ద్వారా మెరుగుపరుచుకునే ప్రయత్నం చేయాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది ద్వారా ఉపాధి శ్రామికులకు మెడికల్ చెకప్ చేసారు.ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు, టాబ్లెట్లు పంపిణీ చేసారు ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది, ఆశ, గ్రామ పెద్దలు, ఉపాధి శ్రామికులు, ఉపాధి మేట్లు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్ పోర్ట్ పనులలో కీలక అడుగు.. ఆ పనులకు టెండర్లు!

వరంగల్ ప్రతినిధి : మే 20 (నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలో విమాన ప్రయాణ సదుపాయాల విస్తరణకు కీలక ముందడుగులు పడుతున్నాయి. ప్రస్తుతం శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కు తోడుగా త్వరలో మరో విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. వరంగల్ సమీపంలోని మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించి ఆధునికంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలను వేగవంతం చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వరంగల్ ప్రజల ఆశ త్వరలోనే నెరవేరనుందని అధికారులు పేర్కొంటున్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల కోసం అధికారులు తాజాగా టెండర్లు ఆహ్వానించారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు ఈ వివరాలను వెల్లడించారు. రన్‌వే విస్తరణకు అవసరమైన భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు, హెచ్చరిక బోర్డుల ప్రతిష్టాపన, ప్రాంగణంలో పెరిగిన ముళ్ల పొదలు మరియు చెట్ల తొలగింపు వంటి పనులతో పాటు భూసార పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం.



ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం దాదాపు రూ.295 కోట్ల వ్యయంతో సేకరించిన 253 ఎకరాల అదనపు భూమిని కలిపి మొత్తం 950 ఎకరాల స్థలాన్ని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కి అధికారికంగా అప్పగించింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ ప్రాజెక్టును సుమారు రూ.850 కోట్ల భారీ బడ్జెట్‌తో చేపట్టనున్నారు.

**భూసార పరీక్షలు, పర్యావరణ అనుమతులకు టెండర్లు**

పర్యావరణ అనుమతులు సాధించడం, భూసార పరీక్షలు పూర్తి చేయడం వంటి బాధ్యతలను ఈ టెండర్లు దక్కించుకున్న సంస్థకు అప్పగిస్తారు. ఈ మౌలిక వసతుల పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్ల దాఖలు ప్రక్రియ పూర్తయింది. షెడ్యూల్ ప్రకారం నేడు సాయంత్రం 5 గంటలకు టెండర్లను అధికారులు ఫైనల్ చేయనున్నారు.టెండర్ ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సంస్థ ఖచ్చితంగా 180 రోజుల (ఆరు నెలల) కాలపరిమితిలోనే ఈ అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేసి నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది.




**రూ.850 కోట్ల భారీ బడ్జెట్‌తో మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం**

## బిర్యానీలో బొద్దింకలతో పరేషాన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: చికెన్ బిర్యాని ని ఆర్డర్ చేసిన కస్టమర్ కు ఫ్యామిలీ ప్యాక్ బిర్యానీ ని పొట్లం ఇప్పి చూడగా బొద్దింకలు దర్శనం ఇవ్వడంతో కస్టమర్లు పరేషాన్ కు గురి అయ్యారు. రోటరీ నగర్ కు చెందిన భాషా తమ కూతురు పుట్టినరోజు సందర్భంగా వైరా రోడ్డులోని హవేలీ రెస్టారెంట్లో ఫ్యామిలీ ప్యాక్ ను ఆర్డర్ చేసి ప్యాక్ చేయించుకొని ఇంటికి తీసుకువెళ్లారు. బర్త్డే కేక్ కటింగ్ అనంతరం ఫ్యామిలీ ప్యాక్ బిర్యానీ పొట్లాన్ని విప్పి చూడగా చనిపోయిన బొద్దింకలు దర్శనం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. వెంటనే హవేలీ హోటల్ వారు ఇచ్చిన రసీదుపై ఉన్న ఫోన్ నెంబర్ కు భాషా ఫోన్ చేయగా హోటల్ యాజమాన్యం అడ్డదిడ్డంగా



సమాధానం చెప్పారు. హవేలీ హోటల్ దగ్గరకు వెళ్లి అడుగగా యాజమాన్యం ఏదో సర్ది చెప్పి ఒప్పించేందుకు ప్రయత్నించారు. హవేలీ హోటల్ కు వచ్చిన మిగతా కస్టమర్లు కూడా ఇలాంటి సంఘటనలు తమకు కూడా జరిగాయని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇలాంటి సంఘటనలు హవేలీ హోటల్లో పునరావృతం అవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పట్ల వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే హవేలీ హోటల్ ను సంపూర్తిగా తనిఖీ చేసి ఇక్కడి వ్యవహారాల పై నిఘా పెట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

## "ల్యాండ్ పూలింగ్ "దోహదం ... హనుమకొండ జిల్లా

**ఆత్మకూర్:(ప్రతినిధి మౌళి అర్షం) నేటి శుభోదయ మే 20;**



హనుమకొండ జిల్లా,ఆత్మకూర్ మండల కేంద్రంలో" వరంగల్ కుడా" ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లేఅవుట్ ,ల్యాండ్ పూలింగ్ ను బుధవారం రోజున కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి,జిల్లా కలెక్టర్,వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ , పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి లు కలిసి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ల్యాండ్ పూలింగ్, లేఅవుట్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి, పనులను మరింత సమర్థవంతంగా చేపట్టాలని పలు సూచనలు చేశారు.సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా లేఅవుట్, రహదారులు, ప్లాటింగ్ పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని అన్నారు.ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా ప్రజలు తమ భూములను అభివృద్ధి కోసం అందించడం వల్ల వారి భూముల విలువ పెరగడంతో పాటు ఆదాయం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే అభివృద్ధి చెందిన లేఅవుట్ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## కార్యకర్తలే పార్టీకి బలం


**- పార్టీ సభ్యత్వ సమన్వయకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ - కేసీఆర్ ని మరలా ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఖమ్మం,వైరా,మధిర, ఇల్లందు నియోజకవర్గాల సమన్వయకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం అందరు కార్యకర్తలు కలిసి బేషజాలు లేకుండా పని చేయాలని సమన్వయకర్తలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి ఎలా అధికారంలోకి వచ్చిందో ప్రజలకు వివరించాలన్నారు.కార్యకర్తలే పార్టీకి బలమని ఎవరెన్ని ఇబ్బందులకు గురిచేసిన ఎదుర్కొంటామని కేసీఆర్ గారిని మరలా ముఖ్యమంత్రిని చేసేంత వరకు విశ్రమించేది లేదని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రతి బూత్ కు ఇద్దరు కార్యకర్తల చొప్పున కమిటీలు వేసుకొని నిబద్ధతతో పనిచేయాలన్నారం. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కిళ్లపల్లి రవీందర్ రావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ,నాయకులు కూరాకుల నాగభూషణం,గుండాల కృష్ణ,ఖమర్,దిండిగాల రాజేందర్,మంజుల,గిరిబాబు,పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమాల రిజిస్ట్రేషన్లో 'ఆనందం'.. ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్!



వరంగల్ ప్రతినిధి : మే 20 (నేటి శుభోదయ):అక్రమ రిజిస్ట్రేషన్లు, లంచాల ఆరోపణలపై వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల తనిఖీలు నిర్వహించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గత నెల క్రితం ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను అదుపులోకి తీసుకున్నారు. వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత నెల 2న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు.. కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నా విషయం తెలిసిందే.అధికారులు అనందం చిట్టాను రట్టూ చేశారు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న ఏసీబీ అధికారులు తాజాగా బుధవారం వరంగల్ (హన్మకొండ) సబ్ రిజిస్ట్రార్-2 దావులూరి ఆనంద్ అక్రమాస్తుల చిట్టాను రట్టు చేశారు. విధుల్లో చేతివాటం ప్రదర్శించి సస్పెన్షన్‌కు గురైన ఇతని నివాసంతో పాటు బంధువుల ఇళ్లపై ఏకకాలంలో దాడులు నిర్వహించిన అధికారులు కళ్లు చెదిరే ఆస్తులను గుర్తించారు. అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు రూ.1.94 కోట్ల అక్రమాస్తులు బయటపడగా బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ ఊహకు అందదని తెలుస్తోంది. ఏసీబీ సీజ్ చేసిన వాటిలో రెండు ఖరీదైన ఇళ్లు, ఆరు ప్లాట్లు, రూ.24.50 లక్షల కరెన్సీ కట్టలు, సుమారు కిలో బంగారం, రెండు కిలోలకు పైగా వెండి, కార్లు, బైకులు, భారీగా బ్యాంకు బ్యాలెన్స్‌లు ఉన్నాయి. అవినీతి సొమ్ముతో ఆనంద్ విలాసవంతమైన జీవితం గడిపినట్లు ఈ దాడుల్లో స్పష్టమైంది.



## బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన గిద్దిగిరి




ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రధాన అనుచరుడు, ఏన్కూర్ మాజీ మండల అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు, లింగన్న పేట మాజీ ఉప సర్పంచ్, బీసీ సంఘ నాయకులు గిద్దిగిరి సత్యనారాయణ బుధవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, బానోత్ మంజుల మదన్ లాల్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తక్కెళ్ళ పల్లి రవీంద్ర సమక్షంలో, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అబద్ధపు హామీలు చూడలేక, బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పాత పరిచయాలను మరొక్కసారి గుర్తు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం మళ్ళీ చిగురించే లా అన్నీ విధాలా శ్రమించి నూతన ఉత్సాహాన్ని తెస్తానని తెలిపారు.

## 30 సంవత్సరాల కష్ట ఫలితం ఇప్పుడు దక్కింది

**: మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మీ**

**నేడు మహిళా కమిషన్ సభ్యురాలు గా ప్రమాణం**



రాజేంద్రనగర్, మే 20 ( ) : 30 సంవత్సరాలుగా సామాజిక, రాజకీయ రంగాలలో తాను చేసిన సేవలకు నేడు ఫలితం దక్కిందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన ఎ సదాలక్ష్మి అన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన ఎ సదాలక్ష్మీ ని బుధవారం పలువురు విద్యార్థినీలు, ఉద్యోగులు, జర్నలిస్టులు రాజేంద్రనగర్ లో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎ సదాలక్ష్మీ మాట్లాడుతూ, 1997 ఫిబ్రవరి 23న శ్రామిక విద్యాపీఠ్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా తానే మాట్లాడిన తీరుకు మెచ్చి శ్రామిక విధ్యాపీఠ్ కు డైరెక్టర్ గా ఉన్న ఉషారాణి సహకారంతో సామాజిక చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానన్నారు. 1997 ఏప్రిల్ 22న రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో 100 మహిళా సంఘాలను ఏర్పాటు చేయడం లో కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. 100 మహిళా సంఘాల ఏర్పాటు సందర్భంగా అదే సంవత్సరం నవంబరు లో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సతీష్ చంద్ర, ఉషారాణి నేతృత్వంలో పెద్ద సభ ఏర్పాటు చేసి అభినందించారన్నారు. 2000 సంవత్సరంలో గోల్ రీవైవల్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్ (గ్రేస్) అనే స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వృద్ధుల సంక్షేమం కోసం, మహిళా సంఘాల ఏర్పాటు కోసం, విద్యావ్యాప్తి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (సీడీఎస్) కు అదే సంవత్సరం లో రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో చైర్మన్ గా ఎన్నుకోబడి రూ.3 కోట్లతో రాజేంద్రనగర్ మునిసిపాలిటీ లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. 2002 లో నగరంలోని 9 మునిసిపాలిటీలలో సెంటర్ ఫర్ అర్బన్ ఎన్విరాన్మెంట్ రీసోర్స్ స్కీమ్ కు ప్రతినిధిగా ఎంపిక కావడం జరిగిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో అకాడమిక్ కౌన్సిలర్ గా పనిచేయడం జరిగిందన్నారు. జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొన్నందుకు బెస్ట్ యూత్ అవార్డును గెలుపొందడం జరిగిందని సదాలక్ష్మీ తెలిపారు. 2014 లో దళిత యువ రత్న అవార్డు, 2018 లో ఏపీజే అబ్దుల్ కలామ్ ఎక్సెలెన్సీ అవార్డులను అందుకోవడం జరిగిందన్నారు. 2009 లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. అప్పటి నుంచి పార్టీలో మహిళా కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. తన పనితీరు ను మెచ్చి ముఖ్యమంత్రి మహిళా కమిషన్ సభ్యురాలుగా ఇచ్చారన్నారు. ఈ నెల 21న ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. తనకు సహకరించిన ముఖ్యమంత్రి తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి బట్టు మల్లు విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.



## కాకి ఈశ్వర్ ముదిరాజ్ గంగమ్మ దంపతులకు 37 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, గంగమ్మ, దంపతులకు 37 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కాకి సత్యనారాయణ ముదిరాజ్, గదగూటి జంగయ్య ముదిరాజ్ , మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ , ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగుటి మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటికల మైసయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, మరియు వారి కుటుంబ సభ్యులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, కాకి సాయిషా ముదిరాజ్,కాకి గౌతమ్ ముదిరాజ్, కాకి సాత్విక్ ముదిరాజ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు ఇట్లు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హెరిటేజ్ వాక్ నిర్వహించిన మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి




( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హెరిటేజ్ వాక్ మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మహేశ్వరం అంబేద్కర్ చౌరస్తా నుండి కొనేరి మెట్ల బావి సందర్శించి శివగంగా ఆలయ నుండి గడికోట ప్రాంగణంలో శిధిలా వ్యవస్థకు చేరుతున్న బావి పరిశుభ్రత గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, జిల్లా పర్యాటక అధికారి ఎస్ ప్రభాకర్, ఆర్కాలజీ అధికారి సుభాష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ అధికారులు, మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ కుమార్,గ్రామపంచాయతీ సభ్యులు టీ బేబీ మక్కాజి, పోల్కం సునీత మహేందర్, ఆవుల కాడి కిష్టమ్మ



శ్రీశైలం, స్వర్ణ గంటి సంజీవ, కడమోని స్వాతి ప్రభాకర్, ఒత్తుల శాలిని సన్నీ కుమార్, కాకి పరమేష్ ముదిరాజ్, ఆకుల వీరి బాబు, సున్నం స్వప్న కృష్ణ, జటావత్ రూకేష్ నాయక్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కర్రెల రాములు ముదిరాజ్, స్వర్ణ గంటి సుభాష్, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్, ఏపూరి సాయిలు, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ శేఖర్. కంప్యూటర్ ఆపరేటర్ రాజు నాయక్, కరోబార్ గోల్కొండ శంకరయ్య, గడికోట పర్యవేక్షకుడు జోల శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గద గూటి హరికృష్ణ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ ఇన్చార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,13 వ వార్డు ఇంచార్జ్ అనిల్ నాయక్,14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు,గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా హెరిటేజ్ వాక్ నిర్వహించారు

## ప్రజా పాలన జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం జరిగిందని,అదే స్పూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మరింత అట్టహాసంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పోటోలు,ఆయా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను,సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించేందుకు వీలుగా సమగ్ర వివరాలతో నివేదికలను అందించాలని ఆదేశించారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా నివేదికలు ఉండాలన్నారు.ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు.ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని,శాఖల వారీగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత,జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్,సీ.పీ.ఓ రతన్,డీ.పీ.ఆర్.ఓ ఎన్.పద్మశ్రీ,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఎంపీడీవోను కలిసిన టీఎన్జీఓస్ ప్రతినిధులు



( నేటి శుభోదయ మహేశ్వరం, మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం లో..టీఎన్జీఓస్ మహేశ్వరం తాలూకా యూనియన్ ప్రతినిధులు బుధవారం మహేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎన్. శారదమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శారదమ్మకు యూనియన్ ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టీఎన్జీఓస్ మహేశ్వరం తాలూకా యూనియన్ అధ్యక్షులు టి. శ్రీధర్ రెడ్డి, కోశాధికారి జి. అమృత వర్షిణి మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయ పరిపాలనా సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ఎంపీడీవోతో చర్చించినట్లు తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సహకరిస్తామని శారదమ్మ హామీ ఇచ్చినట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయాల్లో సౌకర్యాల మెరుగుదల, పరిపాలనా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నేత్ర వైద్య ఆసుపత్రికి మహర్దశ

**-రాష్ట్ర మంత్రి కొండా సురేఖ -100 పడకలకు విస్తరణ, --రూ. 1.73 కోట్లతో అత్యాధునిక పరికరాలు ప్రారంభం**

వరంగల్ ప్రతినిధి : మే 20 (నేటి శుభోదయ)ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం వరంగల్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య ఆసుపత్రి (ఆర్ఈహెచ్) అభివృద్ధిలో భాగంగా రూ. 75 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు.అనంతరం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ( హెచ్ డి ఎస్ ) సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వరంగల్ రీజనల్ ఐ హాస్పిటల్‌ను అత్యాధునిక వైద్య సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.రోగులకు మెరుగైన సేవలందించడమే కాకుండా, ఆసుపత్రిని అన్ని విధాలా బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నామన్నారు.. సిబ్బంది కొరత లేకుండా, అవసరమైన వైద్య పరికరాలను వెంటనే అందుబాటులోకి తెంచేందుకు కృషి చేస్తాం అని మంత్రి పేర్కొన్నారు.వరంగల్ చుట్టుపక్కల జిల్లాల వారికి ఈ





ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్‌గా మారాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ. ఏజెన్సీ ద్వారా రిక్రూట్మెంట్ అయినా వర్కర్స్ విధినిర్వహణలో ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని, విధులకు భంగం కల్పించకుండా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించుటకు వైద్య అధికారులు ముందుండాలని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఫ్రీ బస్సు వలన సుధీర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు వైద్య సేవలు అందించాలని, ఎవ్వరికీ అదనంగా డబ్బులు ఇవ్వరాదని బోర్డు లియర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు.సికేం ఆస్పత్రి అభివృద్ధి లో భాగంగా వారు మాట్లాడుతూ నవ మాసాలు మోసిన తల్లికి బిడ్డ దక్కకపోతే ఆ తల్లి బాధ వర్ణనాతీతమని, ప్రతి ఒక్క గర్భిణి అయినా ప్రతి మహిళ పుట్టింటి నుండి సాగనంపినట్లు గా 108 వాహనం ద్వారా ఆసుపత్రి నుండి వారి ఇంటికి చేర్చాలని ఈసందర్భంగా సి.ఎం సూపర్డెంట్ ను ఆదేశించారు.పేషంట్ బిడ్డతో డిశ్చార్జ్ అయినప్పుడు వారి వీడియోలు సోషల్ మీడియా ద్వారా వైరల్ చేసి పేషెంట్ మాటలను ప్రజలకు తెలిసే విధంగా పబ్లిసిటీ ఇవ్వాల్సిందిగా మంత్రిగారు పేర్కొన్నారు. నార్మల్ డెలివరీలకు ప్రోత్సహించాలని అందుకు యోగా మాస్టర్ను ద్వారా నర్మర్ డెలివరీ అయ్యేందుకు ఉపయోగపడే యోగాసనాలను చేయించేలా చూడాలన్నారు.

ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు:

**ఆసుపత్రి విస్తరణ:**

ప్రస్తుతం ఉన్న 75 పడకల సామర్థ్యాన్ని 100 పడకలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

**వైద్య సేవలు:**

మూడో దశ విస్తరణలో భాగంగా కార్నియా, గ్లాకోమా, రెటినా మరియు స్క్వింట్ విభాగాల యూనిట్లను 4 నుండి 6కు పెంచుటకు నిర్ణయం తీసుకున్నారు. ఆధునిక పరికరాలు: ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్ ద్వారా రూ. 1.73 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేసేందుకు ఆమోదం. సిబ్బంది పెంపు: భద్రత, పారిశుధ్యం మరియు పేషెంట్ కేర్ సిబ్బందిని 32 నుండి 62 మందికి పెంచుతున్నట్లు

ప్రకటించారు. ఖాళీగా ఉన్న టెక్నికల్, నాన్-టెక్నికల్ పోస్టులను ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు.

**ఆదాయ వనరులు:**

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులను పెంపొందించేందుకు, ఆసుపత్రి ప్రాంగణంలో వాణిజ్య దుకాణాలను నిర్మించి అద్దెకు ఇవ్వాలనే ప్రతిపాదనపై చర్చించారు.ఈ కార్యక్రమంలో (టీజీఎంఎస్ఐడీసీ) ఈఈ కె.ఎస్.కే. ప్రసాద్ పాల్గొని, ఆసుపత్రి మరమ్మతులు మరియు సివిల్ పనుల అంచనా వ్యయాన్ని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ విస్తరణ పనులు పూర్తయితే వరంగల్ ప్రాంత ప్రజలకు కంటి చికిత్సలో మరింత నాణ్యమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## తుది దశకు చేరిన ధాన్యం సేకరణ ప్రక్రియ

**మరో వారం రోజుల్లో పూర్తి కానున్న కొనుగోళ్లు**

**వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :జిల్లాలో యాసంగి--2026 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మరో వారం రోజుల్లోపు ధాన్యం సేకరణను పూర్తి చేసేలా చర్యలు చేపట్టామని ఆమె వెల్లడించారు.ప్రభుత్వం తరఫున ధాన్యం సేకరణ కోసం ఐకేపీ,పీఏసీఎస్,మెప్మా ఆధ్వర్యంలో ఈసారి జిల్లాలో మొత్తం 739 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో 6.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని,సుమారు రూ.1,500 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించగా,రైతుల ఖాతాల్లో రూ.1,320 కోట్ల బిల్లులు జమ అయినట్లు వివరించారు.ధాన్యం సేకరణ పూర్తయిన ప్రాంతాల్లో ఇప్పటికే 430 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు తెలిపారు.ఇంకా మిగిలిన కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 40 వేల నుంచి 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని,మరో వారం రోజుల్లో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా కొనుగోళ్లు పూర్తి అవుతాయని పేర్కొన్నారు.పలు ప్రాంతాల్లో వరి కోతలు ఆలస్యంగా జరుగుతున్న కారణంగా ఇప్పుడిప్పుడే దిగుబడులు వస్తుండటంతో,అలాంటి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తున్నామని తెలిపారు.కాగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని



కొనుగోలు కేంద్రాలు,రైస్‌మిల్లుల అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద రైతులు,హమాలీల కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్లు,తాగునీటి సదుపాయం,ఓఆర్ఎస్ సాచెట్లు,మజ్జిగ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.కొన్ని రైస్‌మిల్లుల వద్ద మధ్యాహ్న సమయంలో ఉచిత భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ధాన్యం సేకరణ చివరి దశలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తూ,రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండటంతో పాటు,ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలను సమకూర్చినట్లు,ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మహిళా సంఘాల కోసం శ్రమిస్తున్న బుక్ కీపర్లకు గుర్తింపు ఇవ్వాలి



వికారాబాద్ మే 20నేటి శుభోదయ: మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయించడంలో, రుణాల చెల్లింపులు జరిగేలా పర్యవేక్షణలో విలేజ్ బుక్ కీపర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తమవుతోంది. గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న తమ కష్టాన్ని గుర్తించాలని వారు కోరుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు బ్యాంకుల నుంచి రుణాలు పొందే ప్రక్రియ పూర్తిగా బుక్ కీపర్లపై ఆధారపడి ఉంది. సంఘాలకు రుణాలు మంజూరు చేయించేందుకు అవసరమైన పత్రాలు సిద్ధం చేయడం, బ్యాంకులతో సమన్వయం చేయడం, రుణాల చెల్లింపులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడం వంటి బాధ్యతలను వారు నిర్వర్తిస్తున్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోతే వాటి వసూలు బాధ్యత కూడా బుక్ కీపర్లపైనే పడుతోంది.గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలకు చేరవేయడంలో తమ పాత్ర అత్యంత ముఖ్యమని వారు తెలిపారు. ఎలాంటి వేతనం లేకుండా పని చేస్తున్న తమ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో కుల్కచర్లలోని వెలుగు కార్యాలయం ముందు విలేజ్ బుక్ కీపర్లు రెండు రోజులుగా శాంతియుత నిరసన చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని, తగిన గుర్తింపు మరియు భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపుల పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే నాగరాజు**

వరంగల్ ప్రతినిధి : మే 20 (నేటి శుభోదయ)ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా బాబు జగ్జీవన్ రావు బొమ్మ నుంచి లేబర్ కాలనీ 100 ఫీట్ల రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపుల నిర్మాణ పనులకు బాలాజీ నగర్ జంక్షన్ వద్ద సుమారు రూ" 6 కోట్ల నిధులుతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు...అనంతరం శ్రీనివాస కాలనీ లో సుమారు రూ" 50 లక్షల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు మురుగునీటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందని, పరిసరాలు పరిశుభ్రంగా మారుతాయని అన్నారు...గతంలో వర్షాకాల సమయంలో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు రాజీ పడకుండా సమయానికి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు...అదేవిధంగా డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## మహేశ్వరంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శారదమ్మ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...సాయంత్రం 4 గంటలకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో వైభవంగా "హెరిటేజ్ వాక్" కార్యక్రమం అంబేడ్కర్ చౌరస్తా నుంచి మెట్లబావి, శివ గంగా ఆలయం మీదుగా గడికోట వరకు నిర్వహించబడింది. గ్రామంలోని చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను ప్రజలకు పరిచయం చేయడం మరియు వాటి పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది.ఈ హెరిటేజ్ వాక్ సందర్భంగా మధ్యయుగ కాలానికి చెందిన ప్రముఖ చారిత్రక కట్టడాలు అయిన మెట్ల బావి, శివగంగ దేవాలయం మరియు గడికోటలను సందర్శించి వాటి చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గడికోట వద్ద శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా చారిత్రక కట్టడాల అభివృద్ధి, పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా హెరిటేజ్ ప్రాంతాలలో శుభ్రత, మొక్కల నాటకం, సమాచార బోర్డుల ఏర్పాటు, రహదారి సౌకర్యాల మెరుగుదల మరియు పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చారిత్రక వారసత్వాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్. రవీందర్ రెడ్డి , ఎం.పి.ఓ., పురావస్తు శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు, మహేశ్వరం సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, యువత, గ్రామ ప్రజలు మరియు పంచాయతీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హెరిటేజ్ వాక్ కార్యక్రమం గ్రామ ప్రజల్లో చారిత్రక సంపదపై అవగాహన పెంపొందించడంతో పాటు మహేశ్వరాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

**ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ) , మే 20, ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి ఎక్కువ పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్, మహిళా స్వయం సహాయక సంఘాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్ఎఫ్‌బీఎస్), చేయూత పథకం తదితర అంశాలపై బుధవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సీఈవో దివ్య అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వేగవంతం కావడానికి సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి, ఉపాధి హామీ కూలీలు పూర్తి స్థాయిలో పని దినాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం, చేయూత పథకాల లబ్ధి అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూడీఐడీ (యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ) కార్డులను అందరికీ అందేలా ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలు ఉదయం 05 గంటలకు పనిస్థలాలకు చేరుకొని విధులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మహిళా సంఘ భవనాలు తదితర నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మండలాల్లో నమోదైన జాబ్ కార్డు కార్మికుల హాజరు శాతం పెంచి కనీసం 40 రోజుల పాటు పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద బుక్ చేయగల నిధులపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. జల్ సంచయి జన్ భగీరథి పురస్కారాలను జిల్లా సాధించేలా అధికారులు కృషి చేయాలని కోరారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్‌నెస్ అథెంటికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించి నగదు పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై చీతా ఫోర్స్ టీం మెరుపు దాడి

**: పోలీస్ కమీషనర్ 2 చోట్ల దాడుల నిర్వహణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు,సీ.సీ.ఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ సిబ్బంది అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి వరుస తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాళేశ్వర్ గ్రామ వాగు ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో చీతా ఫోర్స్ టీం మెరుపు దాడి నిర్వహించింది. అక్కడ జేసీబీ సహాయంతో వాగు నుండి ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. దాడిలో ఒక జేసీబీ యంత్రంతో పాటు ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నవీపేట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించారు. అలాగే నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తల్వేద గ్రామ వాగులో అక్రమంగా ఇసుకని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. 5 ట్రాక్టర్ లను స్వాధీన పరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించనైనది. అక్రమ ఇసుక రవాణా,ప్రకృతి వనరుల దోపిడీపై కఠిన చర్యలు కొనసాగుతాయని,ప్రజలు ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

## కందుకూర్ మండల కేంద్రంలో 132 కె.వి ఉపకేంద్రాన్ని ప్రారంభించిన టీజీఎస్పీడీసీఎల్ రంగారెడ్డి జిల్లా చీఫ్ ఇంజనీర్ పాండ్యా



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో..సార్ ఈ రోజు అనగా బుధవారం కందుకూరు లో టీజీ ట్రాన్సకో నిర్మించిన 132కేవీ ఉపకేంద్రాన్ని టీజీస్పడీసీల్ రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజినీర్ పాండ్య ప్రారంభించినారు. ఈ ఉపకేంద్రం ఏర్పాటు వల్ల 33 కె.వి జైత్వరం, పులిమామిడి, నేదునూర్, కందుకూరు ఉపకేంద్రాలకు సరఫరా అవుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమము లో రాజేంద్రనగర్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, ట్రాన్స్కో ఎస్ ఈ లక్ష్మణ్ రావు, కందుకూరు డిఈ గోపాలకృష్ణ, మామిడిపల్లి ఏడిఈ శంకర్, కందుకూరు ఏఈ వేణుగోపాల్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ ఆదేశాలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :పటాన్‌చెరు సర్కిల్‌లోని ముత్తంగి వార్డును జోనల్ కమిషనర్ ఈరోజు సందర్శించారు. సందర్శనలో భాగంగా కంధనూర్, ఘన్పూర్, వెల్మల గ్రామాల్లో పారిశుధ్య పనులను, బోర్‌వెల్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పారిశుధ్య కార్యకలాపాలను సమీక్షించిన జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్, గ్రామాల్లో చెత్త సేకరణ, మురుగు కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోర్‌వెల్‌లు పనిచేయకపోవడం, నీటి ఎద్దడి వంటి సమస్యలపై స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. బోర్‌వెల్ మరమ్మతులు, కొత్త బోర్‌వెల్‌ల ఏర్పాటు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పౌర సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జోనల్ కమిషనర్ వెంట సర్కిల్ స్థాయి ఉప కమిషనర్ మరియు సర్కిల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్




బక్రీద్ పండుగ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి,ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ,అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదునిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాదు డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో నిజామాబాదు డివిజన్ ఏ.సి.పి,సర్కిల్ ఇన్స్పెక్టర్లు,ఎస్ హెచ్ ఓ లు,ఎస్సైలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని,చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని,వాహనాల తనిఖీలు,చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. నిజామాబాదు డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య,హత్యాయత్నం,చోరీలు,మహిళలపై నేరాలు,సైబర్ మోసాలు,డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణా,పేకాట,గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని,రౌడీషీటర్లు,పాత నేరస్తులు,బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి,అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,షీ టీమ్స్,ఈగల్ టీమ్స్,చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు,బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు,జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని,అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట,గుట్కా,ఇసుక,ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత,సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి,నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి,సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం,రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే,స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్)ఎన్.శుభం ప్రకాష్,నిజామాబాద్ ఏ.సి.పి బి.ప్రకాష్ యాదవ్, సి.టి.సి. ఏ.సి.పి రాజశేఖర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, సిసిఆర్బి సి.ఐ ఆర్.అంజయ్య, సి.ఐలు, ఎస్హెచ్ఓలు, ఎస్సైలు, ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్ ఆర్ ఐల సంక్షేమం.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్యకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కృషి

**కీలకంగా మారనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఏపీ పర్యటన**

**మొదటి రోజు ఏపీ ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కమిటీ భేటీ . రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 50 లక్షల వలసదారులు. రెండు రాష్ట్రాల పరస్పర సహకారంతో ఎన్నారై ల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి. తెలంగాణ ప్రభుత్వ అడ్వైజరీ కమిటీని సాదరంగా ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వం. ప్రతి దేశంలో ప్రతినిధులను పెట్టే విధానం,ప్రత్యేక ఏపీ ఎన్ ఆర్ టి సొసైటీ ఏర్పాటు,జిల్లాకో ఎన్ఆర్ఐ సెల్ ఆలోచన ఆమోదయోగ్యమైనవి**

**తెలంగాణ ఎన్నారై విధాన రూపకల్పనలో ఏపీ పర్యటన కీలకం . రెండు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు సాగేలా ఇరుపక్షాల చొరవ. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టీకరణ.తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ తొలి పర్యటన ఏపీలోనే కావడం పట్ల హర్షం**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్రంలో కొత్త ఎన్నారై విధివిధానాల రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ పర్యటన కీలకంగా మారనుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో పర్యటించారు. ఈ నెల 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు సాగనున్న పర్యటనలో భాగంగా మొదటి రోజు అడ్వైజరీ కమిటీ చైర్మన్ డా.బిఎం వినోద్ కుమార్,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి నాయకత్వంలో ఏపీ ప్రభుత్వం ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో భేటీ అయ్యారు. ఈ మేరకు గుంటూరు జిల్లా తాడేపల్లి లో గల ఏపీ ఎన్ ఆర్ టి సొసైటీ కార్యాలయంలో ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎన్ఆర్టి అధ్యక్షులు,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమూరు విజయ్ కుమార్,సిఈఓ కృష్ణ మోహన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాల పై చర్చించారు. ఏపీ ప్రభుత్వం ఎన్నారై సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న విధివిధానాలను మంత్రి,సదరు సిఈఓ కూలంకషంగా వివరించారు. ఎన్నారై ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే విధివిధానాల రూపకల్పనలో ఏపీ ప్రభుత్వం,తమ మంత్రిత్వ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. త్వరలోనే ఏపీ ఎన్నార్టీ టవర్ నిర్మాణం నిర్మాణ దశలో ఉందని త్వరలోనే పూర్తి చూసుకుంటుందన్నారు. దాని ద్వారా దాదాపు 5 నుండి 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారుగా 50 లక్షల మంది వలసదారులున్నారని దీని ద్వారా ప్రభుత్వానికి 30 వేల పైచిలుకు రెమిటెన్స్ రావడంతో పాటు విదేశాల్లో మన రాష్ట్రాల యొక్క ప్రాధాన్యతను పెంపొందించడంలో ఆస్కారం ఉంటుందన్నారు. వాళ్ళంతా మనవాళ్లే కాబట్టి వారి సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అని చెప్పారు. అటు మంత్రి తన వ్యక్తిగత జీవితంలో చదువు,ఉద్యోగం రీత్యా విదేశాల్లో గడిపిన కాలంలోని అనుభవాలను పంచుకున్నారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని,అందులో భాగంగానే రాష్ట్ర ప్రభత్వ ఎన్నారై కొత్త పాలసీని రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వివిధ రాష్ట్రాల పర్యటనలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం ఆనందంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో ఎన్నారై సంక్షేమానికి విధివిధానాల రూపకల్పనకు ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నారై ల కొరకు అమలు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ఎన్నారై ల కొరకు ఇతర దేశాల్లో ప్రత్యేకంగా ప్రతినిధులను నియమించడం,ఎన్నారైలను ఏకతాటిపై తీసుకురావడానికి ఏపీ ఎన్నార్టీ సొసైటీ ఏర్పాటు చేయడం,ప్రతి జిల్లా కలెక్టరేట్ లో ఎన్ఆర్ఐ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రెవెన్యూ పోలీసు సిబ్బందిని కేటాయించడం,24 గంటల పాటు సహాయ కేంద్రం,పంజాబ్ రాష్ట్ర స్ఫూర్తితో ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ ఏర్పాటు,ప్రత్యేక మంత్రిత్వ శాఖ,పరిమితులు లేకుండా ప్రవాసాంధ్ర బీమా తదితర ప్రధాన అంశాలు ఆ వా రా ద యో గ్యం గా ను, అభినందించదగినవి అని కొనియాడారు. అనంతరం తెలంగాణలో గల్ఫ్ కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. అనారోగ్య సమస్యలు మరి ముఖ్యంగా తెలియని నేరాలకు జైలు శిక్ష అనుభవించడం, బాధితుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇతరత్రా సమస్యలను గురించి వివరించారు. అనుకొని సంఘటనల్లో మృతి చెందితే పార్థివదేహాన్ని తరలించడంలో ఎదుర్కొంటున్న సమస్యను గుర్తుచేశారు. వీటన్నింటిని అధిగమించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అడుగులు వేస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నారైలకు తలెత్తే సమస్యలను ఇరుపక్షాల సహకారంతో సమిష్టిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విదేశాలకు వెళ్లే ముందు పకడ్బందీగా ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ ఆర్ టి ఛైర్మన్,ప్రభుత్వ సలహాదారులు వేమూరు రవికుమార్,సీఈఓ డా.కృష్ణ మోహన్,తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి,మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,నంగి దేవేందర్ రెడ్డి,చెన్నమనేని శ్రీనివాస రావు లతో పాటు మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి,రాష్ట్ర గీత కార్మిక సహకారం కార్పొరేషన్ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్,ప్రొఫెసర్లు జునుగురు శ్రీనివాస్,విజయ్ కొర్రా,ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నో సంవత్సరాల నిరీక్షణ ఫలించిన వేళ

**-అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ గబ్రుచౌహాన్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 20 :రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలశీ పరిధిలోని చాకలిగుట్ట తండా పరిధిలోని అయ్యప్ప టెంపుల్ (రెడ్డి) కాలనిలో బుధవారం సర్పంచ్ గబ్రు చౌహాన్ నేతృత్వంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో అండర్ డ్రైనేజీ పైపులైన్ పనులును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. సర్పంచ్ గబ్రు చాహన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రెడ్డి కాలనీ వాసులు నిరీక్షణ చేశారని ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని, ఎన్నో ఏళ్లుగా రెడ్డి కాలనీ వాసుల కల నెరవేరినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజల ప్రయోజనాలు కల్పించాలని ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సంతోషం వ్యక్తం చేస్తూ మాది చేతల ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ లాగా మాటల ప్రభుత్వం కాదని,చాకలిగుట్ట తండా పరిధిలోని ఎలాంటి అభివృద్ధి పనులకైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండలఅధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్లు రవీందర్ నాయక్, వెంకటేష్ గౌడ్, ఆవులమంద శివశంకర్, డైరెక్టర్ రూప్ సింగ్, ఎస్టీ సెల్ నేత శ్రీను నాయక్, రాజు నాయక్, జంగా నరసింహులు, పసుల బుచ్చయ్య, ఆకుల జ్ఞానేశ్వర్, కావలి కృష్ణ, వార్డు మెంబర్లు ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, రాజేష్, బుజ్జి శంకర్, శీను నాయక్, శ్రీనివాస్, నాగేష్, శ్రీను, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం

**ఈనెల 25న చలో హైదరాబాదును జయప్రదం చేయండి.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (టి యు సి ఐ) ఆధ్వర్యంలో నగరంలోని నెహ్రూ పార్క్ కార్మికుల అడ్డా వద్ద పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ....భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉన్నా కార్మికులకు సంక్షేమ పథకాలు సమగ్రంగా అందడం లేదన్నారు. ఇన్సూరెన్స్ రెన్యువల్ ని ప్రైవేటు కంపెనీలకు ఇవ్వకూడదన్నారు. నిర్మాణ రంగ కార్మికులు సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని,60 సంవత్సరాలు దాటిన కార్మికులకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. పెళ్లి సమయంలో,పిల్లలు పుట్టినప్పుడు ఇచ్చే 30 వేల ఆర్థిక సహాయాన్ని లక్ష రూపాయలకు పెంచాలన్నారు. ఎండాకాలం కార్మికులు అడ్డాల వద్ద నిలుచోవడానికి షెల్టర్లు,తాగునీరు,మూత్రశాలల సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అర్హులైన వాళ్లందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 25న హైదరాబాద్ లో లేబర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు బి.లింగం, భవనానిర్మాణ కార్మికులు సంతోష్,కరణ్, మహేష్,రవి, సాయన్న, గంగాధర్, సల్మాన్, ఫయాజ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నూతన ఎంపీడీవో గా శారదమ్మ బాధ్యతలు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం నూతన ఎంపీడీవో గా శారదమ్మ బాధ్యతలు చేపట్టారు అనంతరం ఎంపీడీవో శారదమ్మ మాట్లాడుతూ...మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సహకరిస్తామని శారదమ్మ హామీ ఇచ్చినట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, కార్యాలయాల్లో సౌకర్యాల మెరుగుదల, పరిపాలనా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు

## భజరంగ్ దళ్ కార్యకర్తలు ముందస్తు అరెస్ట్

**శివకుమార్ చారి,అరవింద్ మీర్జా,సందీప్ సింగ్ లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలింపు**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 20:తెలంగాణ రాష్ట్ర గోరక్షణ విభాగం పిలుపు మేరకు హైదరాబాద్ లోని మోతినగర్, బబ్బు గూడ ఆవుల సంత బంద్ ను చేపట్టింది.బంద్ కు వెళు న్న కొత్తూరు భజరంగ్ దళ్ కార్యకర్తలు శివకుమార్ చారి,అరవింద్ మీర్జా,సందీప్ సింగ్ లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో బబ్బు గూడ ఆవుల సంతలో జరుగుతున్న ఆవుల క్రయ, విక్రయాల్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గోవులను రక్షించే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్న తీరును చూస్తే సిగ్గుచేటు పబ్లిక్ గా కూరగాయల దుకాణాల వలె గోమాంసాన్ని విక్రయిస్తున్న గాని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన గాని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ధర్మరక్షణకై పాల్పడుతున్న బజరంగ్దళ్ కార్యకర్తలపై గోవుల రక్షణ సమితి కార్యకర్తల పై జరుగుతున్న ఈ చర్యలకు మేము సిగ్గుపడుతున్నానని వెల్లడించారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం.

**ఆన్లైన్లో మందుల అమ్మకాలను,ఆఫర్లను ఆపాలంటూ డిమాండ్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :జిల్లా వ్యాప్తంగా మందుల దుకాణాల బంద్ విజయవంతం అయినట్లు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.మధుసూదన్ తెలిపారు.మందులను ఆన్ లైన్ అమ్మకాలను,ఆఫర్లను నిలిపివేయాలని కోరుతూ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఒక్కరోజు దేశవ్యాప్త మందుల దుకాణాల బంద్ కు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది.జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ....కరోనా సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకూడదని కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్లో మందుల అమ్మకాలని ప్రవేశపెట్టిందన్నారు.కరోనా ముగిసినప్పటికీ,ఇప్పటికీ ఆన్లైన్లో మందుల అమ్మకాలు కొనసాగుతున్నవని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా 20 నుంచి 50 శాతం వరకు రాయతీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతు నాసిరకం మందులను సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా దిగివచ్చి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో నడిచె దుకాణాలలో మందుల అమ్మకాలను ప్రోత్సహించాలని కోరారు.ఈమధ్య ఎఐ టెక్నాలజీతో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తయారుచేసి మందులను తెప్పించుకోవడం చాలా ప్రమాదకరమన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.సుధాకర్,కోశాధికారి ఎం.సాయిలు,ఉపాధ్యక్షులు సురేందర్,రవీందర్ రావు,పట్టణ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,కార్యదర్శి సంతోష్,కోశాధికారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి ఊరిలో పార్టీ జెండా పాతేద్దాం

**టిఆర్ఎస్ శ్రేణులకు సీమల రమేష్ కురుమ పిలుపు**

**మే 20 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు జెండా పండుగ**

**షాద్ నగర్ ఎంపీడీఓ కార్యాలయం ముందు పార్టీ జెండా దిమ్మె పనులు ప్రారంభం**

**పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించిన సీమల రమేష్ కురుమ. హాజరైన పార్టీ నేతలు.షాద్ నగర్లో ఘనంగా ప్రారంభమైన పార్టీ జెండా పండుగ కార్యక్రమాలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 20: తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడమే లక్ష్యంగా, ప్రతి ఊరిలో పార్టీ జెండాను ఎగురవేయాలని షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ పిలుపునిచ్చారు. షాద్ నగర్ నియోజకవర్గంలో బుధవారం టిఆర్ఎస్ శ్రేణులు జెండా పండుగ కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించాయి. బుధవారం షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు పార్టీ జెండా దిమ్మె పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై సీనియర్ నాయకులు రంగన్నగౌడ్ తదితర నేతలతో కలిసి పార్టీ జెండా దిమ్మె పనులను ప్రారంభించి, మే 20 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ఈ జెండా పండుగ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా సీమల రమేష్ కురుమ మాట్లాడుతూ... పార్టీ అధినేత్రి కవిత పిలుపు మేరకు ప్రతి ఊరిలోనూ టిఆర్ఎస్ జెండా రెపరెపలాడాలని ఆకాంక్షించారు. కవిత అడుగుజాడల్లో నడుస్తూ, ఆమె ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. మన నియోజకవర్గంలోని చౌదరిగూడ వేదికగానే కవితక్కా పార్టీ మొదటి జెండాను ఆవిష్కరించారన్నారు. అదే సభ ద్వారా ప్రజలకు చేయబోయే ప్రతి హామీని ఆమె స్పష్టంగా వివరించారన్నారు. కవితక్కా ఆశయాలు ఎంతో గొప్పవని, తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి, సర్వతోముఖాభివృద్ధి కేవలం కవితక్కా నాయకత్వంతోనే సాధ్యమవుతుందన్నారు.?నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకూ టిఆర్ఎస్ ఆశయాలు, ఆకాంక్షలు తెలిసేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే నేడు ఈ జెండా పండుగను ప్రారంభించామని చెప్పారు. వచ్చే నెల రోజుల పాటు నియోజకవర్గంలోని ప్రతి వాడలోనూ, ప్రతి పల్లెలోనూ పార్టీ జెండాలను పండగ వాతావరణంలో ఎగురవేసి, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్.శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్ గౌడ్, మహిళ నాయకురాలు అర్చన, ఉమేష్ గౌడ్, ఇమామ్, అంగోత్ సునీత, దిలీప్ కుమార్, శంకర్, ముత్యాలు, శైలజ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ది "షో పుటప్

**అనుమతులు లేకుండానే 28 వేల కోట్లు ఖర్చు చేశారు.. నామ్ కే వాస్తేగా ప్రాజెక్టు పనులు..**

**విధివిధానాలు లేవు.. భూ సేకరణ లేదు..**

**అందుకే సీఎం రేవంత్ ను కలిసాం.. ఇక సవాలుగా తీసుకొని లక్ష్మీదేవి పల్లిని పూర్తి చేస్తాం..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 20:పాలమూరు ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ కేవలం షో పుటప్ చేసింది.. ఇంత పెద్ద ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి కేటాయించిన నిధుల్లో సగం మాత్రమే ఖర్చు చేసింది.. ఆ సొమ్ము కూడా అవినీతిపాలైంది.. అందుకే లక్ష్మీదేవి పల్లి అలా మిగిలిపోయింది.. ఇప్పుడు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలమంతా పట్టుబట్టి సీఎంను కలిసాం.. ప్రాజెక్టు పనులను ఒకదానికి తీసుకొస్తున్నాం.. ప్రతిష్టాత్మక ఈ ప్రాజెక్టుకు ప్రాణం పోస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేస్తాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్, పాలమూరు ప్రాజెక్టు విషయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను కలిసిన ఆయన ఈ సందర్భంగా హలో షాద్ నగర్ తో మాట్లాడారు. కెసిఆర్ ఆనాడు పాలమూరు ప్రాజెక్టు ఎజెండా గాని మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి పోటీ చేసి విజయం సాధించారని, కానీ తరువాత ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఆరు లిఫ్టుల్లో నాలుగు మాత్రమే పనులు జరిగాయని, అవి కూడా కాలువల విషయంలో విధివిధానాలు పాటించకుండా, భూసేకరణ చేయకుండా ఇష్టారాజ్యంగా పనులు చేశారని అన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రజలను వంచించారని ఆరోపించారు. ప్రాజెక్టుకు గతంలో కేటాయించిన 55 వేల కోట్లలో 28 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అందులో కూడా విపరీతమైన అవినీతి జరిగిందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టు పేరు చెప్పి తాగునీటికి అనుమతులు తీసుకొని ఘనత వహించారని ధ్వజమెత్తారు. ఇక స్థానికంగా కేసీఆర్ నుంచి స్థానిక నాయకుల వరకు లక్ష్మీదేవి పల్లి గురించి ఎన్నికల్లో మాట్లాడారని, ఇక్కడ రిజర్వాయర్ నిర్మిస్తే నెత్తి మీద కుండ ఉన్నట్లే అని నమ్మించారని కానీ ఎక్కడ కూడా పనులు జరగలేదని అన్నారు. లక్ష్మీదేవి పల్లి నిర్మించకపోతే ఓట్లు అడగమని చెప్పారని గత ఎన్నికల్లో సిగ్గులేకుండా ఓట్లు అడిగితే ప్రజలు కర్రు కావాల్సి వాత పెట్టారని విమర్శించారు.గత ప్రభుత్వ పాలనలో సాధారణంగా మున్సిపాలిటీలో జరిగే అవినీతి నిర్మాణాలకు పైరవీలతో అనుమతులు ఇచ్చినట్లు కెసిఆర్ ఫామ్ హౌస్ లో కూర్చొని పాలమూరు అనుమతులు ఇచ్చేసారని ఎద్దేవా చేశారు.

### కేటీఆర్ పోరు లక్ష్మీదేవి పల్లి నుంచి చేయాలి..

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహిస్తున్నట్లు, నియోజకవర్గంలో జరిగే ఈ కార్యక్రమానికి కేటీఆర్ రానున్నట్లు చెబుతున్నారని అయితే కేటీఆర్ తన పోరుబాటను లక్ష్మీదేవి పల్లి నుంచి చేపడితే బాగుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సలహా ఇచ్చారు. అక్కడికి వెళితే ఎంత భూమిని సేకరించారు.. ఎంత శాతం పనులు చేశారు.. 10 ఏళ్ల పాలనలో ఏం వెలగబెట్టారు.. అన్న విషయాలు అక్కడ నుంచే ప్రజలకు చెప్తే బాగుంటుందని అన్నారు. పాలమూరు ప్రాజెక్టు దుస్థితిలో ఉండడానికి, లక్ష్మీదేవి పల్లి జలాశయం ఒక అంగుళం కూడా ముందుకు కదలకపోవడానికి కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్, కేటీఆర్ లే కారణమని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు.

### పట్టు బట్టి సాధించాం..

ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉండి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కోసం తాను ఎన్నో పోరాటాలు చేశానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అధికారంలోకి రాగానే ఈ రిజర్వాయర్ పై గతంలో సీఎంను, మంత్రులను కూడా కలిశానని అన్నారు. ఇందులో భాగంగానే తాజాగా ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలమంతా కలిసి సీఎంను కలవడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు, భూ సేకరణ, నిధుల కేటాయింపు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా తాను, పరిగి ఎమ్మెల్యేతో కలిసి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ అవసరం గురించి సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించి పాలమూరు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తయితే షాద్ నగర్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## పెండింగ్ లో ఉన్న ఇండ్ల సమస్యలపై

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ నీ కలిసిన సర్పంచ్ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వెంటనే వచ్చేటట్లు చూడాలని గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు వార్డు సభ్యులు ఎం రవి నాయక్, ఎం గోపి నాయక్, ఎం దేవా నాయక్, ఎం ధర్మ నాయక్, ఎం శ్రీనివాస్ నాయక్, ఎం సూర్య నాయక్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండర్ రవిశంకర్ నేతృత్వంలో బెంగుళూరులో కొనసాగుతున్న 45వ వార్షికోత్సవ వేడుకల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ధ్యానం,యోగ,సత్సంగ్,ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వార్షికోత్సవ వేడుకలతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండర్ రవిశంకర్ 70 వ జన్మదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో 10వేలకు పైగా కేంద్రాలను నడిపిస్తూ ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక వైపు నడిపిస్తున్న సంస్థ అని కొనియాడారు.ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ అనేక ఆశ్రమాలను నెలకొల్పడమే కాకుండా భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ



వేడుకల్లో పాల్గొని ధ్యాన మందిరాన్ని ప్రారంభించారని చెప్పారు.ఈ ధ్యాన మందిరంలో అడుగుపెట్టడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జగిత్యాల కేంద్రీయ విద్యాలయానికి చెల్గల్లోనే 10 ఎకరాల భూమి కేటాయించాలి

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి ఇతర చోట ప్రతిపాదించండి**

**సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 20 నేటి శుభోదయ :జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయం స్థాపన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చల్గల్ లోని వాలాంతరీ కి చెందిన గల పది ఎకరాల భూమిని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు కేటాయించారని,ఇట్టి భూమిని కేంద్రీయ విద్యాలయ పేరిట బదలాయింపు చేయాలన్నారు.కేవీఎస్ నిబంధనల ప్రకారం కనీసం 5 ఎకరాల భూమి అవసరం ఉండగా,ప్రభుత్వం కేవలం 2 ఎకరాల భూమిని మాత్రమే ఆమోదించడం దురదృష్టకరమని విమర్శించారు.చెల్గల్ గ్రామంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం 10 ఎకరాల భూమి కేటాయించిన ప్రభుత్వం,కేంద్రీయ విద్యాలయానికి మాత్రం సరైన భూమి ఇవ్వకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని అన్నారు.నర్సింగపూర్ సమీపంలో ప్రతిపాదించిన స్థలం రహదారి,రవాణా సౌకర్యాలు లేకపోవడంతో పాటు చెత్త నిల్వ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల విద్యాసంస్థకు పూర్తిగా అనర్హమని పేర్కొన్నారు.అందువల్ల చెల్గల్ గ్రామంలోని 10 ఎకరాల భూమిని వెంటనే కేంద్రీయ విద్యాలయానికి కేటాయించాలని,లేకపోతే జగిత్యాల విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని కోల్పోయే పరిస్థితి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## నాట్కో ఫార్మా పరిశ్రమ ముందు శవంతో ఆదోలన ఉద్రిక్తత

**సాంబశివరావు, ప్రసాద్ వేధింపులతోనే కార్మికుడు కిషోర్ ఆత్మహత్య**

**నాట్కోఫార్మా పరిశ్రమ ముందు శవంతో గ్రామస్తులు - ఉద్రిక్తత**



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలం పరిధిలోని నాటుకో ఫార్మా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు కిషోర్ ఆత్మహత్యకు కంపెనీకి చెందిన సాంబశివరావు, ప్రసాద్ ఇరువురే కారణమని కిషోర్ కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పరిశ్రమ ముందు శవంతో మెరుపు ధర్నాకు



దిగారు. వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వెంటనే అరెస్టు చేయాలని కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులు పెద్ద ఎత్తున కంపెనీ ముందుకు తరలి రావడంతో కొత్తూరు పోలీసులు వారిని సముదాయించి శవాన్ని షాద్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి పోస్టుమాస్టకు తరలించినారు

## కొండాపూర్ డివిజన్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విస్తరణ

**నూతన అధ్యక్షునిగా మహమ్మద్ జాంగిర్ నియామకం..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్లో బుధ వారం రోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం ప్రారంభంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ నూతన అధ్యక్షునిగా మహమ్మద్ జాంగిర్ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.కార్యక్రమంలో హాఫీస్పేట్ ప్రాంతానికి చెందిన ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. వారికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగాని నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల భారీగా పార్టీలో చేరిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తీన్మార్ మల్లన్న ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులపై జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జావేద్ భాయ్, ఫిరోజ్ భాయ్, ఫయాజ్ భాయ్, అమర్, సమీర్, షరీఫ్, మొసీన్, ఖదీర్, జుబేర్, అభిషేక్, నరసింహా తదితరులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ షాపుల బంద్ సంపూర్ణం

**- ఈ ఫార్మసీ అక్రమ విధానాన్ని నిలిపివేయాలి**

**- ఫార్మసీ రక్షణ, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసంమే మా శాంతియుత ఉద్యమం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసిడి) పిలుపుమేరకు ఖమ్మం జిల్లాలో మెడికల్ షాపులు, కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ డిస్ట్రిబ్యూటర్లు బుధవారం ఒక్కరోజు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ది ఖమ్మం డిస్ట్రిక్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరగోపాల్, షేక్ మౌలాలి, కోశాధికారి రాజారావు లు " నేటి శుభోదయ" తో మాట్లాడారు.ఫార్మసీ రక్షణ కోసం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం కెమిస్టను కాపాడాలని, అక్రమ ఈ-ఫార్మసీలకు నో చెప్పాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటానికి, న్యాయమైన వ్యాపార విధానాలను అమలు చేయడానికి 12.40 లక్షల కెమిస్టులు, 4-5 కోట్ల అధారితుల జీవనోపాధిని రక్షించడానికి శాంతియుత నిరసనలో భాగంగా ఒక్కరోజు బంద్ ను విజయవంతంగా ముగించామని తెలిపారు.ప్రెస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయం జరుగుతుందన్నారు ప్రెస్క్రిప్షన్ల దుర్వినియోగంజరుగుంతుందని వారు ఆరోపించారు.మా ప్రస్తుత వ్యవస్థ సరైన మందు సరైన రోగికి చేరేలా చూస్తుందని, ఈ వ్యవస్థలో ఏ మార్పు జరిగినా ప్రజా ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నగర, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తథ్యం

**: ఎం పి వద్దిరాజు రవిచంద్ర**




ఖమ్మం, నేటి శుభోదయ ::: వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతాయని, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమాగా చెప్పారు.ఇందుకు కేసీఆర్ పదేళ్ల పాటు అందించిన సుపరిపాలనయే నిదర్శనమన్నారు.కేసీఆర్ తెలంగాణ సాధించడమే కాక బంగారుమయంగా తీర్చిదిద్దితే,కాంగ్రెస్ పాలకులు నాశనం పట్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.భద్రాచలంలో బుధవారం సాయంత్రం జరిగిన పార్టీ సమన్వయకర్తల సమావేశంలో ఆయన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా ఇంఛార్జి తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 23 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడమే కాక కలెక్టరేట్ల గొప్పగా నిర్మించడమే కాక 33 వైద్య, నర్సింగ్ కాలేజీలు నెలకొల్పారన్నారు.బీఆర్ఎస్ పాలనలో రైతులతో పాటు ప్రజలందరూ సంతోషంగా జీవించారని,24 గంటలు ఉచిత విద్యుత్ అందించారని, అన్నదాతలు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి వారి ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, గొప్ప చరిత్రను,అందుకు భిన్నంగా ఇప్పుడు రాష్ట్రంలో



కొనసాగుతున్న విధ్వంసం గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుదామన్నారు.ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరిగే అవకాశాలు ఉన్నందున,యువతను,మహిళల్ని ప్రోత్సహిస్తూ బీఆర్ఎస్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఎటువంటి వివాదాల జోలికి పోకుండా ఒక కుటుంబం మాదిరిగా మనమందరం మరింత సంఘటితమవుదామని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల మధ్య ఉంటూ,వారి ఆపదసాపదలో కలిసి మెలిసి ముందుకు సాగే నాయకులను పార్టీ అధినేత కేసీఆర్ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.సభ్యత్వ నమోదు ప్రక్రియలో మనమంతా చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కంకణబద్ధులమై ముందుకు సాగుదామని గులాబీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు మానే రామకృష్ణ,రాంప్రసాద్, నర్సింహమూర్తి తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ సర్కారును బొందు పెడదాం

**గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర**




ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమమే తప్ప, కాంగ్రెస్ సర్కారులో ఎటువంటి పనులు ముందుకు సాగడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.పాలకులు తమ సొంత పనులు చక్కబెట్టుకోవడంలో నిమగ్నమయ్యారని,పాత వాటికి రిబ్బన్స్ మాత్రం కట్ చేస్తున్నారని ఆయన విమర్శించారు.ఎంపీ రవిచంద్ర బుధవారం సాయంత్రం భద్రాచలంలో ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లతో కలిసి విలేకరులతో మాట్లాడారు.నిత్యం అయోధ్య జపం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ పాలకులు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధి గురించి ఏ మాత్రం కూడా పట్టించుకోకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు.బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశాల మేరకు శ్రీసీతారామచంద్రస్వామి కొలువైన భద్రాచలం క్షేత్రాన్ని,ఈ జిల్లా సమగ్రాభివృద్ధి గురించి పార్లమెంటులో పలుమార్లు లేవనెత్తానని ఆయన పేర్కొన్నారు.భద్రాచలం ఆనుకుని ఉన్న 5 గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాల్సిందిగా, రైల్వే మార్గాన్ని ఇక్కడ వరకు పొడగించాలని, కొత్తగూడెంను రైల్వే డివిజన్ గా ప్రకటించాలని పార్లమెంటులో ప్రస్తావించానని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఖమ్మం- కొత్తగూడెం-పాల్వంచ-భద్రాచలం మీదుగా బస్తర్ వరకు ఉన్న రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన మరోసారి డిమాండ్ చేశారు.రుణమాఫీ కాక,రైతుభరోసా అందుక,ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అన్నదాతలు పుట్టెడు దుఃఖంతో పిట్టల మాదిరిగా రాలిపోతున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన చెందారు.కాంగ్రెస్ రెండేళ్ల అసమర్థ పాలనతో విసిగిపోయిన ప్రజలు "రేవంత్ పోవాలి-కేసీఆర్ రావాలి"అని ముక్తకంఠంతో నినదిస్తున్నారన్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మొద్దునిద్రపోతున్న కాంగ్రెస్ సర్కారును బొందపెట్టేందుకు ప్రజలతో కలిసి ముందుకెడుతూ కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కీలక సమన్వయ సమావేశం

**- డిజిటల్ సభ్యత్వ నమోదు ద్వారా పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి**

**- కార్యకర్తలే పార్టీకి వెన్నెముక, అంకితభావంతో పనిచేసిన వారికే భవిష్యత్తులో ప్రాధాన్యత**

**- ఖమ్మం జిల్లా వేదికగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం అవుతుంది**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్‌లో ఖమ్మం, ఇల్లందు, మధిర, వైరా నియోజకవర్గాలకు సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. బిఆర్ ఎస్ పార్టీ చేపట్టబోయే డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ విస్తరణ, కార్యకర్తల భాగస్వామ్యం, జిల్లా రాజకీయ పరిస్థితులపై విస్తృత చర్చ జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తక్కినపల్లి రవీందర్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తొలిసారిగా అత్యాధునిక డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతుండడం పార్టీ ఆలోచనా విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ నిజమైన పార్టీ అభిమానులు, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు సభ్యత్వం అందేలా పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త "పార్టీ సభ్యత్వమే లక్ష్యం -- పార్టీ విజయమే ధ్యేయం" అనే నినాదంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, సముచిత అవకాశాలు తప్పకుండా లభిస్తాయని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ నాయకత్వం సమిష్టి భావనతో పనిచేస్తుందని, వ్యక్తిగత స్వార్థాల కంటే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన నాయకులు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క లు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించి కేవలం కమిషన్లు, ప్రభుత్వ భూముల దోపిడీ రాజకీయాలకే పరిమితమయ్యారని విమర్శించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఇప్పటివరకు "తట్టెడు మట్టి కూడా పోసిన దాఖలాలు లేవని" తీవ్రస్థాయిలో ఎద్దేవా చేశారు. నిరుపేదల గుడిసెలను కూలగొట్టి పేదల కన్నీళ్లు కార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా భూదాన్ బాధితుల విషయంలో అధికార పార్టీ అహంకార ధోరణితో వ్యవహరించిన సమయంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి బాధితులకు మళ్లీ అక్కడే ఇంటి స్థలాలు లభించే వరకు పోరాటం కొనసాగించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడాలని పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా వేదికగా ఉద్యమాలు, పోరాటాలు మరింత ఉధృతం అవుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే బీఆర్ఎస్ ముఖ్య నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు, అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణగదొక్కడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వం శ్రీ రా మ ం ర క్ష లా మారిందని, గత బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజల మదిలో చి ర స్థా యి గా నిలిచి వున్నాయని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిందని, ప్రస్తుతం కొనసాగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైనవేనని గుర్తు చేశారు. జిల్లా ప్రజల శాశ్వత సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపుదిద్దుకున్న సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమని, ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లా చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ఆ ప్రాజెక్టులను నత్తనడకన ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ హరి సింగ్, ఖమ్మం నగర మాజీ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఆర్‌జేసీ కృష్ణ, బానోతు మంజుల, గిరిబాబు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమ్మర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**- వరద సహాయక శిబిరాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.- మ్యాన్‌హోల్స్ మూసివేత, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపుకు ప్రాధాన్యత.- వరద విపత్తుల సన్నద్ధతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వరద విపత్తుల సన్నద్ధత సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొని అధికారులతో ఖమ్మం, ఎదులాపురం మున్సిపాలిటీలు, సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత అనుభవాలను పరిశీలిస్తే ఖమ్మం, ఎదులాపురం ప్రాంతాలు వరదల ప్రభావానికి అధికంగా ప్రభావానికి గురవుతున్నాయని తెలిపారు. నీటి మట్టం 16 అడుగులకు చేరుకుంటే మొదటి దశ హెచ్చరిక, 19 అడుగులకు రెండవ దశ హెచ్చరిక, 24 అడుగులకు చివరి దశ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలు సహకరించకపోయినా ప్రాణనష్టం జరగకుండా అవసరమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా ఎవాక్యుయేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలని, సహాయక శిబిరాలకు అవసరమైన వస్తువులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పడవలు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, జిప్ కవర్లు తదితర సామగ్రిని సిద్ధంగా ఉంచడంతో పాటు మంచి ఈతగాళ్లను గుర్తించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని, అవి ముంపు ప్రాంతాలకు సమీపంలో ఉండేలా చూడాలని సూచించారు. వరదల సమయంలో ఎగువ, దిగువ ప్రాంతాల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.వరదల సమయంలో ఇళ్ల కూలిపోవడం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్లే అధికప్రాణనష్టం సంభవిస్తుందని పేర్కొంటూ అలాంటి ప్రమాదాలను పూర్తిగా నివారించేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ప్రతి సహాయక శిబిరంలో ఆహారం, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర మౌలిక దుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి మూసివేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం తవ్విన ప్రదేశాలను స్పష్టంగా గుర్తించేలా డీమార్కేషన్ చేయాలని సూచించారు. వరదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. వరద ప్రవాహ మార్గాలు, ముంపు ప్రాంతాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత సమర్థవంతంగా ఉండాలని, వాతావరణ అంచనాల ప్రకారం ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. సరైన ప్రణాళిక జాగ్రత్తలతో వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి**

**- మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి**

**- దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి**

**- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్**







ఖమ్మం, నేటి శుభోదయ ::: చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కార్మికులసమీకరణ పెంచి, పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల్లో కనీసం 25 శాతం మందిని వచ్చే 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని, నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ మామిడిపండ్లకు భలే గిరాకే గిరాకీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆర్గానిక్ పద్ధతిలో పండించిన మామిడి పండ్లకు రోజురోజుకు గిరాకే గిరాకీ పెరుగుతోంది. వినియోగదారులు ఈ ఆర్గానిక్ పండ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు . సంపూర్ణ ఆర్గానిక్ పద్ధతిలో దొరికే మామిడి పండ్ల కోసం వినియోగదారులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్న తరుణంలో శ్రీ శివశక్తి ఆర్గానిక్ మామిడి తోటలో పండించిన మామిడి పండ్ల కోసం వినియోగదారులు విపరీతంగా ఆసక్తి చూపుతున్నారు. రామన్నపేట లోని శ్రీ శివశక్తి ఆర్గానిక్ మామిడి తోటలో ప్రారంభం నుంచే ఆర్గానిక్ పద్ధతిని ఉపయోగిస్తున్నారు. శ్రీ శివశక్తి ఆర్గానిక్ మామిడి తోటలో ఆర్గానిక్ మామిడిపండ్లు పండించడానికి తొలి దశలో తోటలోని చెట్టు మొదలులో ఎటువంటి రసాయనాలు వేయరు. కేవలం ఆవు పేడ, జీవామృతం , వేప పిండి వేస్తారు. అలానే పువ్వు దశలో పుల్లటి పెరుగు, ఇంగువ కలిపి స్ప్రే చేస్తారు. పురుగు దశలో వేప నూనె, సోప్ వాటర్ స్ప్రే చేయిస్తారు. పండించేటప్పుడు గడ్డి , ప్రభుత్వ అనుమతి కలిగిన వాటి ద్వారా పండిస్తారు. ఇలా ఎక్కడా రసాయనాల వాడకం లేకుండా చక్కని ఆర్గానిక్ మామిడి పండ్లు లభిస్తున్నాయి. చెట్టు మీద కాయ పండదు. చెట్టు ఆరోగ్య ప్రయోజనాల కోసం పండించకూడదని మామిడి తోట యజమానులు విశ్వసించి వినియోగదారుల ఆరోగ్యానికి కొండంత భరోసా ఇస్తున్నారు. ఖానాపురం హవేలీ లోని శ్రీ జయ శ్లోక పాఠశాల యాజమాన్యం శర్మ షిఫాలి, జగదీష్ శర్మ ఈ అరుదైన కార్యక్రమానికి






శ్రీకారం చుట్టి తమ రామన్నపేట ఐదు ఎకరాల శ్రీ శివశక్తి ఆర్గానిక్ మామిడి తోటలో ఆర్గానిక్ మామిడి పండ్లను గత ఐదు సంవత్సరాలుగా ఆర్గానిక్ పద్ధతిలో పండిస్తూ వినియోగదారుల మన్నలను పొందుతున్నారు. తమ తోటలోని ఆర్గానిక్ మామిడి పండ్లను మామిళ్ళగూడెం లోని గీతాంజలి డిగ్రీ కళాశాల పక్కన ఉన్న శ్రీ బాలా గణేష్ నిలయంలో ప్రతిరోజు అమ్మకాలు నిర్వహిస్తున్నారు. వినియోగదారులకు సంపూర్ణ ఆరోగ్యకరమైన మామిడి పండ్లను అందించాలనే సామాజిక బాధ్యతతో శ్రీ జయ శ్లోక పాఠశాల యాజమాన్యం ఈ బృహత్ కార్యక్రమాన్ని గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తూ ప్రజల నుంచి ప్రశంసలందుకుంటున్నారు. ఈ సందర్భంగా షిఫాలీ జగదీష్ శర్మ మాట్లాడుతూ రామన్నపేట లోని శ్రీ శివశక్తి ఆర్గానిక్ మ్యాంగో గార్డెన్ నందు ప్రకృతి వ్యవసాయ విధానంలో, సేంద్రీయ పద్ధతిలో మామిడి సాగు చేస్తున్నామని తెలిపారు. సేంద్రియ ఫలాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుతున్నారు. ఆర్గానిక్ మామిడి పండ్లు కావలసినవారు 7730936416 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని శ్రీ జయ శ్లోక హై స్కూల్ యాజమాన్యం షిఫాలి, జగదీష్ శర్మ కోరారు.

# సుక్కమ్మ అంతిమయాత్రలో ప్రకాష్ నగర్ ప్రజల జన సందోహం



ఖమ్మం మే 20 నేటి శుభోదయ:ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన నారమళ్ల సుక్కమ్మ మృతితో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఆమె పార్థివదేహానికి రిపోర్టర్లు కామల వీరయ్య, గాదరి బాబు, మల్ల వెంకటరత్నం జై భీమ్ నారమళ్ళ తదితర ప్రముఖులు, పలువురు పెద్దలు, మేధావులు, మాజీ ఉద్యోగస్తులు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుక్కమ్మ ఇద్దరు కుమారులను ఎంతో కష్టపడి పెంచి పెద్ద స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో జీవితాంతం శ్రమించారు. ఆమె కుమారుల్లో ఒకరు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండగా, మరొకరు హోంగార్డుగా సేవలందిస్తూ కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకున్నారు. అయితే కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టుతూ ఒక కుమారుడు అకాల మరణం చెందాడు. మరో కుమారుడు హోంగార్డు విధులతో పాటు కుటుంబ పోషణ కోసం పార్ట్‌టైమ్‌గా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. జీవితాంతం కష్టనష్టాలను ఎదుర్కొంటూ కుటుంబాన్ని నిలబెట్టిన సుక్కమ్మ సేవాభావం, త్యాగం, కుటుంబంపై చూపిన ప్రేమను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ సేవల పట్ల ఆమె కుటుంబం చూపిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొంటూ స్థానికులు ఆమె మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# ఆన్లైన్లో ఫార్మసీ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా మెడికల్ షాపులు బంద్ విజయవంతం

**పాలేరు డివిజన్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ యూనిట్ యూనియన్ అధ్యక్షులు గుర్రం అనిల్**




తిరుమలాయపాలెం మే 20 నేటి శుభోదయ:భారతదేశం లో కరోనా సమయం లో భారత ప్రభుత్వం ఆన్లైన్లో మందుల విక్రయాలను ప్రోత్సహిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసర్మించుకోవాలని కోరుతూ ఆన్లైన్లో ఫార్మసీ మందుల అమ్మకాలకు వ్యతిరేకంగా అల్ ఇండియా ఆర్గనైజషన్ అఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ దేశ వ్యాప్తంగా ఇచ్చిన బందు పిలుపు మేరకు తిరుమలాయపాలెం మండలం పరిధిలోని మెడికల్ షాపులన్నీ సంపూర్ణంగా బందులో పాల్గొని బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాలేరు డివిజన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ యూనిటీ యూనియన్ అధ్యక్షులు గుర్రం అనిల్ మాట్లాడుతూ కరోనా సమయంలో భారత ప్రభుత్వం ఆన్లైన్ ఫార్మసీ మందుల అమ్మకాలను ప్రోత్సహిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసర్మించుకోవాలని ఆయన కోరారు. ఆన్లైన్ ఫార్మసీ మందుల అమ్మకాల ద్వారా ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని ప్రజలు అవగాహన లేకుండా వైద్యుల సలహాలు లేకుండానే ఆన్లైన్లో మందులు ఆర్డర్ చేస్తున్నారని దీనివల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని ఆన్లైన్లో ఫార్మసీ మందులు విక్రయాలను వెంటనే నిలిపివేస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు. ఆన్లైన్ ఫార్మసీ మందుల విక్రయాల ద్వారా మెడికల్ షాపుల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫార్మసీ మందుల ఆన్లైన్ విక్రయాలను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లోహిత మెడికల్ గుర్రం అనిల్ శ్రీ లక్ష్మీ మెడికల్ గోకినపల్లి నవీన్ళి బోస్రి శ్రీ వెంకటేశ్వర మెడికల్ వెంకటేశ్వర్లు భాస్కర్ కుమార్ లక్ష్మణ్ నాగరాజు రామారావు శ్రీను మధు మోర ఉపేందర్ రెడ్డి రుక్మాచారి తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలను విక్రయించేవారిపై కఠిన చర్యలు తప్పవు

**అవగాహన సదస్సులో ఎస్ఐ కూచిపూడి జగదీష్....**



తిరుమలయపాలెం మే 20 నేటి శుభోదయ:వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులకు లైసెన్సులు కలిగిన విత్తనాల దుకాణ యజమానులు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని రైతులను నకిలీ విత్తనాల విక్రయించి మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు జరిగిన విత్తనాల దుకాణ యజమానులతో రైతులతో అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి నిర్వహించగా స్థానిక ఎస్ఐ కూచిపూడి జగదీష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదం పొందిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని గ్రామాల్లో రైతులను మోసం చేసేందుకు గుడ్డ సంచులలో నకిలీ విత్తనాలను తక్కువ రేటుకి ఇస్తున్నామని రైతులను నమ్మబలికి అమృత కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వ్యక్తులు ఎవరైనా గ్రామాల లో సంచరిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఎరువుల దుకాణం యజమానులు రైతులకు విక్రయించే ప్రతి విత్తనాలపై తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని రైతు వివరాలు పంట వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆమోదం లేని గడ్డి మండలం విక్రయిస్తే పురుగుమందుల షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని ఆయన అన్నారు. రైతులు తప్పనిసరిగా విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాంరెడ్డి, ఫెర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు జనరల్ సెక్రటరీ ప్రతాపని వీరేశం మాజీ ప్రెసిడెంట్ పానుగంటి హనుమాన్ రెడ్డి డీలర్లు రైతులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**: జిల్లా నేత కొట్టే రాజశేఖర్**



కొణిజర్ల, నేటి శుభోదయ ::: భారతరత్న మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను వాడవాడలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు కొట్టే రాజశేఖర్ బుధవారం పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి యువత సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు శిరస్మరణీయమని ఆ మహనీయుని యొక్క ఆశయాలను యువత యువకుల ముందుకు తీసుకెళ్లాలని వారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. దివంగత మహానేత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చేసినటువంటి ఎన్నో ఆధునిక టెక్నాలజీ ఫలితంగా టెలికాం తో పాటు దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు బాటల వేసిన ఘనతవారికి దక్కుతుందని చెప్పారు. ఈ దేశం కోసం ఈ దేశ ప్రజల సంక్షేమం కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టిన మహనీయుడు రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు సానుభూతిపరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాలు పార్టీ ప్రజా ప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున వర్ధంతి వేడుకల్లో పాల్గొని వాడవాడల ఘనంగా నిర్వహించే



మహనీయుడికి ఘనమైన నివాళులర్పించి వారు సేవలను కొనియాడాలని రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పార్టీ గ్రామ శాఖలో మండల శాఖలో నియోజకవర్గ శాఖలో జిల్లా బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మహనీయుడు వర్ధంతి వేడుకల్లో ఘనమైన నివాళులర్పించాలని కోరారు.


# రోజు రోజుకు పెరుగుతున్న ఏసిబి కేసులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వంలో ఈ ఏడాది అవినీతి ఆరోపణలకు పాల్పడ్డ సుమారుగా 200 మంది కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే సుమారు 280 మంది ఉద్యోగులపై అవినీతి ఆరోపణల కేసులను ఏసీబీ నమోదు చేయడం జరిగింది. వారి వద్ద నుండి భారీ నగదును ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సుమారు 157 ట్రాప్ కేసుల్లో సుమారు 227 కి పైగా ఏసీబీ కేసులు నమోదు చేయటం జరిగింది. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించు కున్న వారిపై సుమారు 15 మందిపై కేసు నమోదు చేయడం జరిగింది. డి ఏ కేసుల్లో సుమారు 96 కోట్లు నగదును సీజ్ చేయడం జరిగింది . దాని అధికారిక ప్రకటన లో తెలియ వచ్చింది. 56 ఆకస్మిక తనిఖీలు, 26 రెగ్యులర్ ఎంక్వయిరీలు చేయడం జరిగింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను అరెస్టు చేయడం జరిగింది. లెక్కల్లో సుమారు 96 కోట్లు సీజ్ చేసినప్పటికీ మార్కెట్ విలువలో పైగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఏసీబీ అధికారులు ఏడాది ప్రభుత్వ అవినీతి ఆరోపణలు లెక్కకు మించి ఆస్తులు కూడగట్టుకున్న అధికారులు ఉద్యోగులపై భారీగా దాడులు చేసి ఎక్కువ కేసులు నమోదు చేసినట్లు స్పష్టమవుతుంది. ఇది అవినీతి ఆరోపణలకు లంచం తీసుకుంటూ చట్టానికి దొరకని వారికి గుండెల్లో రైళు పరిగెత్తిస్తున్నాయని చెప్పవచ్చు. ఇది అవినీతికి పాల్పడే, పాల్పడిన వారికి చెంపపెట్టుగా చెప్పవచ్చు. ఇది శుభ పరిణామం గా అభివర్ణించవచ్చు.కంచే చేను మేస్తే అవినీతి నిరోధక శాఖలో పనిచేసే ఒక అధికారి ఇంట్లో కొన్ని కోట్ల రూపాయల నగదు దొరకటం జరిగింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని తేటతెల్లమైంది. ఏసీబీ అధికారులు కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆ శాఖపై విశ్వాసం కోల్పోయిన ప్రమాదం ఉంది. ఎవరో ఒకరు తప్పు చేస్తే ఆ తప్పు ఆ శాఖ కళంకం ఏర్పడే ప్రమాదం ఉంది. కావున ఇంటి దొంగల పై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. వారు రైడ్ చేస్తున్న సమాచారాన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి చేరకుండా చూడాల్సిన బాధ్యత ఆ శాఖ పై కూడా ఉంది. ఏది ఏమైనాప్పటికీ ఈ ఏడాది కొరడా ఝులిపించి ఎందరో అధికారులను పట్టుకొని డిపార్ట్మెంట్ సేవలు అభినందనీయమని సామాన్య ప్రజలు హర్షిస్తున్నారు.

# దుర్గానగర్ చౌరస్తాలో రోస్ట్ అండ్ ఫైర్స్- ప్రైమ్ నెస్ట్ కేఫ్ ప్రారంభం



నేటి శుభోదయ రాజేంద్రనగర్ : యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ముందుకు సాగాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం దుర్గానగర్‌లో యంజాల నాగేష్ నేత ఆధ్వర్యంలో రోస్ట్ అండ్ ఫైర్స్- - ప్రైమ్ నెస్ట్ కేఫ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని రిబ్బన్‌కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు. ఇందులో బర్గర్స్, ఫిజ్జాస్, ఫ్రైడ్ చికెన్, స్నాక్స్, క్రీప్పీ ఫ్రైడ్ చికెన్, ఫైర్స్, సాండ్‌విచ్‌స్, మోమోస్, వెఫల్స్, ఐస్‌క్రీమ్స్,



మోక్‌టేల్స్, స్మూతీస్, చాక్లెట్స్ తదితర సదుపాయాలు కల్పిస్తున్నారు. అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు మన్నికగా, నాణ్యమైన సౌకర్యాలను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. యంజ్యాల నాగేష్ మాట్లాడుతూ... సామాన్యులకు తక్కువ ధరలో పిజా బర్గ్ స్టోర్ ని అందించాలి అని ఉద్దేశ్యం తో ఈ స్టోర్ ని ప్రాంభించం ఇంటర్నేషనల్ బ్రాండ్స్ పోటీగా నాణ్యత కూడిన ఫుడ్ అందించాలి అనే ఉద్దేశ్యం బ్రాంచ్ ప్రాంభించం అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్ ,మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ధనంజయ్, మసూన వెంకటేష్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, భాసశ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, బిర్రు రాధాకృష్ణ, కైరం కొండ శ్రీను సన్నావుల రామకృష్ణారెడ్డి యాంజల శేఖర్ నేత, దొంత రాజు నేత, కోట పవన్ కుమార్ నేత, ఎల్లప్ప, అడికె జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, సంతోష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, చిన్న, తదితరులు పాల్గొన్నారు......

# విమర్శ, ప్రతి విమర్శలతో కాంగ్రెస్, బిఆర్ ఎస్ లతో ఎవరికి దక్కేనో మేయర్ కుర్చీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్వరలో జరగనున్న ఖమ్మం నగర కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార, ప్రతిపక్ష నాయకులు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరావుపై ఘాట్ అయిన విమర్శలు సంధిస్తున్నారు. రానున్న ఖమ్మం నగర కార్పొరేషన్ ఎన్నికలలో క్యాడర్ ను కార్యకర్తలలో ధైర్యాన్ని నింపి భరోసాతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నారు పువ్వాడ అజయ్ కుమార్. కార్పొరేషన్ ఎన్నికల్లో విజయదశగా పయనించేందుకు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే నగరంలో విస్తృత పర్యటనలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు. మళ్ళీ తన పూర్వ వైభవం చాటుకునేందుకు అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వ్యూహానికి, ప్రతి వ్యూహం ఈ విధంగా చేస్తారా. వారు చేపట్టిన ప్రజా సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కార్పొరేషన్ గెలుపుకు తమ వంతు కర్తవ్యంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనాప్పటికీ నగర కార్పొరేషన్ ఎన్నికలు వేడి మొదలైంది. ఎన్నికలు ప్రతిపక్ష పార్టీలకు, అధికార పార్టీలకు ప్రతిష్టాత్మకమైన చెప్పవచ్చు. మునుముందు వాడి వేడి విమర్శలు మొదలయ్యే తరుణం ఆసన్నమైంది. వెయిట్ అండ్ సి మరి.

# తెలంగాణ లో రెడ్ అలర్ట్ : వాతావరణ శాఖ




ఖమ్మం, నేటి శుభోదయ ::: రెడ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ నిపుణులు. ఈనెల 21 నుంచి 29 వరకు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల టెంపరేచర్ కి పెరుగుతుందని కావున ప్రజలు బయటకు వెళ్ళవద్దని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్గొండ, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, గద్వాల్, వనపర్తి జిల్లాలకు రెడ్ అలర్ట్ వాతావరణ నిపుణులు జారీ చేశారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపుల పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే నాగరాజు**



వరంగల్ ప్రతినిధి : మే 20 (నేటి శుభోదయ):ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా బాబు జగ్జీవన్ రావు బొమ్మ నుంచి లేబర్ కాలనీ 100 ఫీట్ల రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపుల నిర్మాణ పనులకు బాలాజీ నగర్ జంక్షన్ వద్ద సుమారు రూ" 6 కోట్ల నిధులుతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు...అనంతరం శ్రీనివాస కాలనీ లో సుమారు రూ" 50 లక్షల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు మురుగునీటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందని, పరిసరాలు పరిశుభ్రంగా మారుతాయని అన్నారు...గతంలో వర్షాకాల సమయంలో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు రాజీ పడకుండా సమయానికి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు...అదేవిధంగా డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# గడప గడపకు గులాబీ సభ్యత్వం ఇవ్వాలి




భద్రాచలం, నేటి శుభోదయ ::: ప్రతి గ్రామాన గడప గడపకు గులాబీ సభ్యత్వం ఇవ్వాలనీ బి ఆర్ ఎస్ నాయకులు పిలుపు ఇచ్చారు. ఆ పార్టీ అశ్వరావుపేట, భద్రాచలం నియోజకవర్గం మండల సమన్వయకర్తల సమావేశంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడారు. బుధవారం భద్రాచలం లోని హరిత హోటల్ లో జరిగిన బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం అని ఆయన ఆరోపించారు.ప్రజా సమస్యలపై పట్టింపు ఉండదు కానీ పబ్లిసిటీ స్టంట్ ఎక్కువ అయిందని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురుతుందనీ ఆయన ధీమా వ్యక్తం చేసారు.పార్టీ సమన్వయకర్తలు ఐక్యంగా పనిచేస్తూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలనీ కోరారు. ఈసారి పార్టీ సభ్యత్వం అంతా డిజిటల్ పద్ధతిలోనే జరుగుతుందని వివరించారు. బూతు స్థాయిలో శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ 2028 కథన రంగంలో కార్యకర్తలు యుద్ధానికి సిద్ధంగా ఉండాలనీ కోరారు.కార్యకర్తల కష్టం మీద గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తర్వాత గోడ దూకి పార్టీ కి నమ్మకద్రోహం చేశాడనీ విమర్శించారు. అయినప్పటికీ భద్రాచలం నియోజకవర్గం లో కార్యకర్తలు నాయకులు బలంగా తమ పార్టీ తోనే ఉన్నారనీ ఆయన గుర్తు చేసారు. ఏమాత్రం అధైర్యపడవద్దు అని వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.ఎంత గొప్ప వారైనా గడప దాటితే మళ్ళీ తిరిగి వచ్చేది లేదనీ అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు లో భాగం గా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ను ప్రచారం చేయాలనీ ఆయన సూచించారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బ్రహ్మాండంగా సమావేశాలు జరుగుతున్నాయనీ తెలిపారు. పార్టీ సభ్యత్వం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలనీ కోరారు. బూతు లెవల్ స్థాయిలో సమావేశాలు పెట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేద్దాం అని పువ్వాడ అజయ్ అన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, స్థానిక నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, ఆకోజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్సార్ 220, 817 జీవోలను ఉపసంహరించుకోవాలి



: కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ భద్రాచలం, నేటి శుభోదయ ::: 24 గంటల దేశవ్యాప్త బంద్ లో భాగంగా బుధవారం భద్రాచలం డివిజన్‌లో కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్సార్ 220 (జి ఎస్‌ఆర్ 220), జిఎస్సార్ 817 (జి ఎస్ ఆర్ 817) చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను పూర్తిగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు.అయితే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యవసర వైద్య సేవలకు మాత్రం ఈ బంద్ నుండి మినహాయింపు ఇచ్చారు.ఈ బంద్‌లో భాగంగా భద్రాచలం టూరిజం హోటల్ ప్రాంగణం నుండి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద మెడికల్ షాపుల నిర్వాహకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం, సిఐటియు నాయకులు పూర్తి సంఘీభావం ప్రకటించారు. టూరిజం హోటల్ వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీలో సిపిఎం సీనియర్ నాయకులు బాల నరసా రెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ ఎ జె. రమేష్ ప్రసంగించారు. కెమిస్ట్ల న్యాయమైన పోరాటానికి తాము అండగా ఉంటామని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేలా ఉన్న జీవోలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కెమిస్ట్స్‌తో పాటు డివిజన్ పరిధిలోని దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్ మండలాలకు చెందిన కెమిస్టు, ఫార్మసిస్టు అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.